Differentiating work can be difficult as well to meet the needs of all students. In order to have that perfect pair of pants to fit all students, teachers must be willing to put their ego and pride aside and stretch the pants just a little wider so that multiple sizes can fit.

We all know how it is to try and fit into a fresh pair of washed jeans. The jeans that fit you the day before now feel tighter twenty-four hours later. If we think about how that one pair of jeans fit the day earlier and then the next day they do not, this is how many students feel! One day they feel like they understood the information and then the next day, nothing makes sense.

Using differentiated instruction is not about separating students or creating one lesson plan for many. It's about assessing student needs throughout the year. While one lesson plan will help several students at one point, another lesson plan may not work for the rest. Assessing students' needs does not need to be cumbersome. It can be as simple as noticing non-verbal clues in the classroom to written work.

We need to learn how to fit into a pair of jeans that did not fit us. We should be able to use a modified form of differentiated instruction to meet the needs of all our students. If they did not like their grade, they had the choice to complete one of the two alternative assignments. They should be given a chance to choose because, after all, they are the ones who truly knew their own learning abilities.

When one pair of pants does not fit, we shouldn't just give them away and buy a different pair. We need to stretch them a little to fit better.




తరగతి గది స్థాయిలో , పాఠశాల స్థాయిలో వివిధ అంశాలపై పరిశోధనలు చేయడం ఉపాధ్యాయుల వృత్తిలో భాగంగా ఉండాలని ఐ.ఏ.ఎస్.ఇ. కళాశాల విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ ఎమ్మెస్సార్ శర్మ అన్నారు. చిట్టి పరిశోధన, చిన్ని తరహా పరిశోధనలు పై డైట్ అధ్యాపకులకు ప్రత్యేక అవగాహన కొరకు విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ ఎమ్మెస్సార్ శర్మగారు ఒకరోజు సదస్సు భీమిలిపట్నం డైట్ లో 2023 మార్చి 14 న నిర్వహించారు. జిల్లా యందలి అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ విద్యా పథకాలు, విద్యార్థులు యొక్క అభ్యసనా సామర్థ్యాలు, నూతన బోధనా పద్ధతులు తదితర అంశాలలో సమస్యని ఎంచుకొని పరిశోధనలు చేయాలని, ఉపాధ్యాయులు కూడా వీటిని తమ సొంతంగా తరగతిగది, పాఠశాల స్థాయిలోనే చేసి సమస్య పరిష్కారాలు సాధించే విధంగా జిల్లా విద్యా శిక్షణ సంస్థ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధనా సంస్థ వారి సూచనల మేరకు డైట్ అధ్యాపకులు చేయవలసిన చిన్న తరహా పరిశోధనల కు ఉండవలసిన లక్షణాలు పరిశోధనలో గల సోపానాలు మొదలగు వాటి గురించి ఆయన వివరించారు. పరిశోధనకు వినియోగించాల్సిన టూల్స్ ఎంపిక లో తీసుకోవలసిన జాగ్రత్తలు టూల్స్ ను ఉపయోగించవలసిన అవసరాలను మొదలగునవి ఉదాహరణలతో సహా వివరించారు. ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ యు మాణిక్యం నాయుడు తో పాటు అధ్యాపకులందరూ పాల్గొన్నారు




March 30th is International Pencil Day, one of the most influential communication tools! On this day, in 1858, the American Hymen L. Lipman received the patent for a pencil with an eraser attached to the end. But it all started with the discovery of graphite... Then, in the 1600s, an English woodworker

thought of enclosing graphite in wood, and the first wooden pencil was born! The best part is that people could bring it anywhere, while being affordable and erasable. Today's pencils contain a mix of two ingredients: ground-up graphite and clay, imagined by scientist and military commander Nicolas-Jacques Conté. Every year, more than 14 billion pencils are produced in the world!






జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం రెండవ సెమిస్టర్ విద్యార్థుల కోసం మార్చి 15 నుంచి మార్చి 17 వరకు మాదిరి పాఠ్య బోధన ప్రదర్శనలు నిర్వ హించడమైనది.

ఛాత్రోపాధ్యాయులు త్వరలో టీచింగ్ ప్రాక్టీస్ చేయనున్నందున విద్యార్థులకు పాఠ్యాంశం బోధించే తీరును, బోధనలో పాటించవలసిన నియమాలు, పద్ధతులు, జాగ్రత్తలు మొదలగు విషయాలు అనుభవంలో తెలుసుకొనుటకై మార్చి 15 న




అధ్యాపకురాలు శ్రీమతి ఎం మహాలక్ష్మి తెలుగులో ఐదవ తరగతి లో మంచి బహుమతి అనే పాఠ్యాంశాన్ని మాదిరి బోధన చేశారు. అనంతరం 4 వ తరగతి తెలుగు పద్యభాగం నుండి మాదిరి పాఠ్య బోధనను విశ్రాంత అధ్యాపకులు శ్రీ మృత్యుంజయ రావు గారు నిర్వహించారు.



మార్చి 16న శ్రీ సి ఏ సోమయాజులు గారు గణితం సబ్జెక్టు 2 వ తరగతిలో 'కొలతలు' అంశాన్ని మాదిరి పాఠ్య బోధన చేశారు. గణిత పాఠ్యాంశాల మాదిరి బోధనలో మార్చి 17 న శ్రీ మతి జె. మాధవి గారు కూడికలు పాఠ్యాంశాన్ని బోధించారు.



ఛాత్రోపాధ్యాయులు ప్రతి మాదిరి బోధనను నిశ్చయంగా పరిశీలిస్తూ ఉపాధ్యాయుడు తరగతి గదిలో ప్రవేశించినప్పటి నుండి పాఠ్యాంశం పూర్తి అయ్యేవరకు జరుగుతున్న ప్రతీ కార్యకలాపాన్ని పరిశీలించారు. తమ యొక్క పరిశీలన పత్రంలో నమోదు చేశారు ప్రతి పాఠ్య బోధన అనంతరం ఛాత్రోపాధ్యాయులు తమ అభిప్రాయాలను, తమ సందేహాలను మాదిరి బోధన చేసిన ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు






మార్చి 6 నుండి 10 వరకు ప్రాథమిక స్థాయిలో తెలుగు గణితం సబ్జెక్టులలో పాఠ్య పథకాన్ని తయారు చేయుట కొరకు ద్వితీయ సెమిస్టర్ ఛాత్రోపాధ్యాయులకు కార్యశాల నిర్వహించడం అయినది. విశ్రాంత అధ్యాపకులు శ్రీ పి. మృత్యుంజయ రావు, తెలుగు అధ్యాపకురాలు శ్రీమతి ఎం మహాలక్ష్మి గారలు ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు గార్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాథమిక తరగతులకు తెలుగు పాఠ్య పథకం తయారు చేయడంలో సోపానాలను ఒక్కొక్కటి, వివిధ ఉదాహరణలతో పి. మృత్యుంజయ రావు గారు వివరించారు.

ఛాత్రోపాధ్యాయులందరితో రెండు నుంచి ఐదు తరగతుల తెలుగు పాఠ్య పుస్తకాలలో ఒక్కో పాఠ్యాంశాన్ని ఎంపిక చేసి వారిచే పాఠ్య ప్రణాళికను తయారు, చేయించి అందులో ఒక్కో సోపానంలోని అంశాలను ఏ ఉద్దేశంతో రాశారో, వారితోనే వివరింప చేశారు. అనంతరం మార్చి 8, 9, 10 తేదీలలో గణిత పాఠ్య పథకాన్ని ప్రాథమిక తరగతులకు ఎలా తయారు చేయాలో సోదాహరణంగా వైస్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ అధ్యాపకురాలు శ్రీమతి జె. మాధవి, శ్రీ సి. ఏ. సోమ యాజులు వివరించారు. వివిధ గణిత ప్రక్రియలు చతుర్విధ ప్రక్రియలు నోటి లెక్కలు మొదలగునవి విద్యార్థులకు బోధించడానికి పాఠ్య ప్రణాళికలో ఎటువంటి కృత్యాలు ఇవ్వాలో ఉదాహరణలతో వివరించారు. గణిత పాఠ్య ప్రణాళికలోని సోపానాలను, వాటికి తగు బోధన అభ్యసన కృత్యాలను వినియోగించవలసిన బోధనోపకరణాలను గురించి వివరించారు. అందరు ఛాత్రో పాధ్యాయులతో బృందాలుగా ఏర్పరచి మాదిరి పాఠ్య ప్రణాళికను తయారు చేయించారు.

## *Lesson Plans approvals*

మార్చి 17 నుండి 23 వరకు ఛాత్రోపాధ్యాయులు తమ టీచింగ్ ప్రాక్టీస్ కొరకు తయారు చేసుకున్న పాఠ్య ప్రణాళికలను సంబంధిత అధ్యాపకులు పరిశీలించి ఆమోదించే కార్యక్రమం జరిగింది. రెండవ సెమిస్టర్ ఉపాధ్యాయులు తెలుగు గణితంలో తాము తయారుచేసిన ఎంపిక చేయబడిన పాఠాల కోసం తయారుచేసిన పాఠ్య ప్రణాళికలు అధ్యాపకులు పరిశీలించి తగు సూచనలు చేస్తూ చేయవలసిన మార్పులను సూచిస్తూ పాఠ్యాంశానికి తగు కృత్యాలు సరిపడినవా లేదా పరిశీలించి

.



ఛాత్రోపాధ్యాయులతో మరల ఆలోచింపజేసి వారు రాసిన పాఠ్య ప్రణాళికను మరల సవరణలతో వ్రాయించి చివరకు మార్చి 23 వ తేదీన అందరి పాఠ్య ప్రణాళికలను ఆమోదించడం జరిగింది. ఏడు రోజులపాటు విద్యార్థులు పాఠ్య ప్రణాళికను మరలా, మరలా రాసి త్వరగా మంచి పాఠ్య ప్రణాళికను రూపు దిద్దుకున్నారు.



అనంతరం మార్చి 24 వ తేదీ నుండి జిల్లా విద్య శిక్షణ సంస్థకు అందుబాటులో ఉన్న భీమునిపట్నం, ఆనందపురం మండలాల్లోని ప్రాథమిక పాఠశాలలకు టీచింగ్ ప్రాక్టీస్ కొరకు వెళ్లడం జరిగింది. బృందాల వారీగా కేటాయించిన పాఠ్య అంశాలను ఆయా పాఠశాలల్లో అక్కడి ఉపాధ్యాయుల పరిశీలనలో వీరు బోధించడం జరిగింది




రెండవ సెమిస్టరు చాత్రోపాధ్యాయుల కొరకు 2023 మార్చి 13 నుండి 14 వరకు రెండు రోజుల పాటు బోధనోపకరణాల తయారి కార్యశాల నిర్వహించాడమైనది. వివిధ రంగుల చార్టులు, రంగు రంగుల పెన్నులు, రంగు కాగితాలు వినియోగించి ప్రాధమిక తరగతులలో తెలుగు, గణితం సబ్జెక్ట్స్ సాధారణ పాఠ్యాంశాల బోధన కొరకు అవసరమైన తెలుగు వర్ణమాల, గుణింతాలు, ఒత్తులు, సరళ పదాలు, పాఠ్యాంశ ముఖ చిత్రం, అంకెలు, గణిత సంజ్ఞలు, ఆకారాలు మొదలగు ఆకర్షనీయమైన మోడల్స్ తయారు చేయడం జరిగింది.

## 'మంచోడే అదృష్టవంతుడు' - కథ

ఒక ఊరిలో ఒక రైతు వుండేటోడు. ఆయన చానా పేదోడే కానీ చానా చానా మంచోడు. మూగవాళ్ళకు నోటిలో మాటలాగుండేటోడు. గుడ్డివాళ్ళకు చక్కని చూపులాగుండేటోడు. ముసలివాళ్ళకు చేతికర్రలాగుండేటోడు. ఆడపిల్లలకు ధైర్యాన్నిచ్చే ఆయుధంలా వుండేటోడు. వూరిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా, ఎవరింట్లో ఏ శుభకార్యం జరిగినా అందరికన్నా ముందు అక్కడ వుండేటోడు. కార్యక్రమం ముగిసేదాకా అన్ని పనుల్లో చేయి కలిపేటోడు. అందుకే అందరికీ ఆ రైతంటే చానా ఇష్టం. సొంత బంధువులెక్క చూసుకునేటోళ్ళు. రైతు పెండ్లాం గూడా చానా మంచిది. మొగుడు చేసే పనికి సాయం చేయడమే తప్ప ఏనాడూ ఎదురు మాట్లాడిందీ లేదు, చెయ్యనని వెనక్కి తిరిగిందీ లేదు. ఆ రైతుండే వూరి పేరు జొన్నగిరి. దాని అసలు పేరు సువర్ణగిరి అని, ఒకప్పుడు అశోకుని పాలనలో రెండవ రాజధానిగా ఒక వెలుగు వెలిగిందని చానామంది పండితులంటారు. ఆ వూరిలో వజ్రాలు దొరుకుతాయని పెద్ద పేరు. దాంతో ఎక్కడెక్కడి నుంచో జనాలు వచ్చి ఆశగా ఆ వూరి చుట్టుపక్కల వున్న పొలాల్లో, కొండల్లో నిరంతరం తవ్వుతా వెదుకుతా వుంటారు. అనేకమందికి చానా విలువైన వజ్రాలు ఎన్నోసార్లు దొరికినాయి. రాత్రికి రాత్రి ధనవంతులైనవారు ఎందరో. ఒకసారి ఆ పేదరైతు పొలానికి పోయి దాన్ని దున్నుతా బాగా అలసి పోయినాడు. దాహం అవుతావుంటే తాగుదామని చెంబు పైకెత్తినాడు. అంతలో ఒక్కసారిగా సర్రుమని గాలి పైకి లేచి, దుమ్ము రైతు కంట్లో పడింది. దాంతో చేతిలోని చెంబు జారి కిందపడి నీళ్ళన్నీ పొలంలో ఒలికిపోయినాయి. రైతు కళ్ళు నులుముకుంటూ ఆ చెంబును తీసుకోవడానికి కిందికి వంగినాడు. ఆ నీళ్ళు యాడైతే పడినాయో ఆడ ఏదో తళుక్కుమని మెరిసింది. ఏమబ్బా మెరుస్తావుంది అని పరీక్షగా వంగి చూస్తే.... ఇంగేముంది చానా చానా విలువైన చిన్న వజ్రం నక్షత్రం లెక్క ధగధగా మెరిసిపోతా కనబడింది. నీళ్ళు పడి అంతవరకూ దానిమీదున్న మట్టంతా తొంగిపోయింది. రైతు ఆ వజ్రాన్ని చేతుల్లోకి తీసుకొని "ఆహా... ఎంత అదృష్టం. చూడ్డానికి చిన్నగా వున్నా లోపల ఒక్క మచ్చగూడా లేకుండా తళతళతళ మెరిసిపోతావుంది. ఈ వజ్రం అమ్మి ఇంకొంచం పొలం కొనుక్కుంటే ఇకపై జీవితమంతా ఎటువంటి చీకూ చింతా లేకుండా హాయిగా బతకొచ్చు అనుకున్నాడు. సంబరంగా ఆ వజ్రాన్ని ఇంటికి

తీసుకోనొచ్చి పెండ్లానికి చూపిచ్చినాడు. అమె దాన్ని ముట్టుకోని, ముట్టుకోని మురిసిపోయింది. ఈ విషయం వూరంతా ఒక్కసారిగా గుప్పుమనింది. ఆ రైతు చానా మంచోడు కావడంతో అందరూ సంతోషపద్దారే గానీ ఎవ్వరూ అసూయ పడలేదు. ''నీ మంచితనమే నీకు మేలు చేసింది. నీవు పాటించిన ధర్మమే నీకు వజ్రాన్ని దొరికేలా చేసింది'' అని మెచ్చుకున్నారు. ఆ రైతు పక్కవూరి వజ్రాల వ్యాపారికి తరువాత రోజు వచ్చి దానికి సరియైన ధర చెల్లించి తీసుకుపొమ్మని కబురు పంపినాడు. ఆ రాత్రి దాన్ని భద్రంగా ఒక గూట్లో పెట్టి హాయిగా నిదురపోయినాడు. ఆ ఇంటిలో ఒక పెద్ద ఎలుక వుంది. అది చీకటి పడగానే రైతు ఇంటిలోనికి పోయి గింజలు, మిగిలిపోయిన అన్నం, కూరగాయలు తింటావుండేది. ఎప్పట్లాగే అది ఆ రోజు రాత్రిగూడా ఆహారం కోసం ఇండ్లంతా వెదుకుతా వుంటే దానికి గూట్లో ధగధగా మురిసిపోతావున్న వజ్రం కనబడింది. ఇదేందబ్బా... కొత్తగా వుంది. ఎప్పుడూ చూల్లేదే ఇటువంటి గింజ అని నోటితో పట్టుకోని కొరకసాగింది. అట్లా కొరుకుతావుంటే అది లటుక్కున జారి దాని గొంతులో ఇరుక్కోనింది. అటూ బైటికీ రాక, ఇటు లోపలికీ పోక గిజగిజలాడతా కిందామీదా పడి పొర్లసాగింది. ఆ చప్పుడుకి పొదలో పడుకున్న ఒక పాము పైకి లేచి దాన్ని చూసింది. ''ఆహా... బాగా లావుగా కొవ్వు పట్టి నిగనిగలాడతావుంది. ఎన్నాళ్ళకు దొరికింది ఇంత మంచి ఆహారం. ఈ రోజు దీన్ని పట్టుకోని పండగ చేసుకోవచ్చు' అనుకొని నెమ్మదిగా పొదలమాటున దాచిపెట్టుకుంటా... దాచి పెట్టుకుంటా ఆ ఎలుక దగ్గరికి వచ్చింది. ఎలుక వజ్రం గొంతులో ఇరుక్కోని తనకలాడతా వుంది గదా.... అది పాముని గమనించలేదు. అంతే... ఇంకేముంది పాము ఆ ఎలుకని లటుక్కున పట్టుకోని గుటుక్కున మింగేసింది. అట్లా ఆ వజ్రం ఎలుకతో బాటు పాము నోటిలోకి వెళ్ళిపోయింది. పాము ఎలుకను మింగి సంబరంగా ఒక చెట్టుకింద పొదలో హాయిగా చుట్టచుట్టుకొని పడుకుంది. ఆ చెట్టుపైన ఒక పెద్ద గద్ద వుంది. దానికి ముందురోజునుంచీ తినదానికి ఏమీ దొరకలేదు. దాంతో ఆకలితో అల్లాడిపోతావుంది. చెట్టుపైన కూచోని చుట్టూ చూడసాగింది. దానికి పొదలో పడుకున్న ఈ పాము కనబడింది. 'ఆహా... దొరికిందిరా మంచి పసందైన విందు భోజనం' అనుకుంటూ ఆ గద్ద సర్రున దూసుకోనొచ్చి ఆ పాముని తన వాడిగోళ్ళతో పట్టుకోని ఒక్కసారిగా పైకెగిరింది. పాము అదిరిపడి నిద్రలేచేలోగా తన వాడియైన ముక్కుతో పొడిచి చంపేసింది. ఒక చెరువు పక్కన పెద్ద చెట్టుంటే దానిమీద వాలి తినసాగింది. అట్లా తింటావుంటే మధ్యలో ఈ వజ్రం వచ్చింది. అది ధగధగా మెరుస్తావుంటే తినేదో, కాదో అర్థంగాక ముక్కుతో టపటపా కొట్టి చూసింది. అది బాగా గట్టిగా వుండడంతో పనికిరానిదని కింద వున్న చెరువులో పడేసింది. సరిగ్గా అదే సమయానికి అక్కడికి ఒక పెద్ద చేప వచ్చింది. ఆ వజ్రం సరిగ్గా దాని నోటిలో పడింది. అంతే... అది దానిని గుటుక్కున మింగేసింది. ఆ తరువాత రోజు ఆదివారం. ఆదివారమంటే చానామంది కోళ్ళు, మేకలు, చేపలు, రొయ్యలు తింటా వుంటారు గదా. దాంతో వాటికి బాగా గిరాకీ వుంటుంది. అందుకని జాలరులు చేపలు పట్టదానికని చెరువులోకి వలలు విసిరినారు. ఒకని వలలో ఈ పెద్ద చేప చిక్కుకోనింది. 'ఆహా... ఎంతదృష్టం. పొద్దున్నే నక్కతోక తొక్కి వచ్చినట్టున్నా. అందుకే ఇంత పెద్ద చేప దొరికింది'' అనుకోని వాడు సంబరంగా దొరికిన చేపలు గంపలో ఏసుకోని అమ్ముకోదానికి వూర్లోకి వచ్చినాడు. రైతు పెండ్లాం ఆ రోజు పొద్దున్నే లేచింది. మొగుడు చానా రోజులనుంచీ 'చేపలకూర చెయ్యే ఒక్క రోజైనా' అంటా వున్నాడు. దుడ్లు లేక రేపు చేస్తా, ఎల్లుండి చేస్తా అంటూ ఒక్కొక్క రోజే దాటేస్తావుంది. నిన్ననే కూలీ డబ్బులు చేతికి వచ్చినాయి. దానికి తోడు వజ్రం దొరికింది గదా... ఆ సంబరమూ తోడైంది. దాంతో మొగునికి మంచిగా చేపలకూర చేసి పెడదామని ఇంటిముందు నిలబడి ఎదురు చూస్తావుంది. వాళ్ళ పక్కింట్లో బాగా డబ్బున్న కుటుంబం వుంది. ఆమె గూడా పొద్దున్నే లేచి మొగునికి చేపలకూర చేసి పెడదామని తలుపుకాడ నిలబడి పదురు చూస్తావుంది. అంతలో చేపలమ్మేటోడు ఆ వీధిలోకి వచ్చినాడు. ఇద్దరూ వాన్ని పిలిచినారు. పెద్ద చేప చానా ఖరీదు గదా... దాంతో పక్కింటామె కొనుక్కోనింది. రైతు పెండ్లాం చిన్న చేపను కొనుక్కోనింది. పొద్దున్నే రైతు లేచి సంబరంగా చూస్తే ఇంకేముంది వజ్రం గూట్లో కనబల్లేదు. అది ఎక్కడైనా పడిపోయిందేమోనని మొగుడూ పెళ్ళాలు కలసి ఇండ్లంతా కిందికీ మీదికీ వెదికినారు. కానీ అసలుంటే గదా దొరికేది. పాపం... వెదికీ వెదికీ అలసిపోయినారు. పాపం ఆమె కండ్లనుండి సర్రున నీళ్ళు కారినాయి. ''అదృష్టం చేతికి చిక్కినట్టే చిక్కి జారిపోయిందే'' అని తెగ బాధపడింది. అది చూసి ఆ రైతు ''మనం కష్టపడి సంపాదిచ్చినదైతే పోయినందుకు బాధ పడాలిగానీ వూరికే వచ్చిందానికి బాధ ఎందుకు. అసలు దొరకలేదు అనుకుంటే సరి'' అన్నాడు చిరునవ్వుతో పెండ్లాన్ని ఓదారుస్తూ. అంతలో వాళ్ళింటి తలుపు ఎవరో తట్టినారు. ఎవరబ్బా అని పోయి చూస్తే ఇంకేముంది నగరం నుండి వచ్చిన వజ్రాల వ్యాపారస్తులు. రైతు వజ్రం అమ్ముతానని కబురు పంపినాడు గదా దాంతో కొనదానికని వచ్చినారు. రైతు వాళ్ళకి జరిగిందంతా చెప్పి ''జరిగిందేదో జరిగిపోయింది. ఎట్లాగూ ఇంత దూరం వచ్చినారు గదా. మరలా వెంటనే ఏం వెళతారు గానీ కాసేపు విశ్రాంతి తీసుకోండి. వేడి వేడి చేపలకూర తిని పోదురుగానీ... నా పెండ్లాం చేతివంట అచ్చం పుల్లారెడ్డి నేతిమిఠాయి లెక్క కమ్మగుంటాది'' అన్నాడు. వాళ్ళు సరే

అన్నారు. రైతు పెండ్లాంతో "ఏమే... పొద్దున్నే మనకోసం మాంచి చేపలు కొన్నావు గదా... పాపం వాళ్ళు చానాదూరం నుంచి వచ్చినారు. ఎప్పుడు తిన్నారో ఏమో... తొందరగా జొన్నరొట్టె చేపలపులుసు చెయ్" అన్నాడు. ఆమె సరేనని పెరట్లో కూర్చోని చేపల పొలుసులు తీసి శుభ్రం చేస్తావుంటే పక్కింటామె వచ్చి "అక్కా.... అనుకోకుండా మా దగ్గరి బంధువుల్లో ఒకాయనకు ఆరోగ్యం బాగాలేదని, ఆఖరిచూపు చూడ్డానికి క్షణం గూడా ఆలస్యం చేయకుండా వున్నఫలానా వచ్చేయమని కబురొచ్చింది. అందుకే ఎక్కడిపనులు అక్కడే వదిలేసి వెంటనే వెళ్ళి పోతావున్నాం. పొద్దున్నే నీతోబాటు ఒక పెద్ద చేప కొన్నా గదా... అది తీసుకో. దానిమీద మీ పేర్లే రాసిపెట్టినట్టున్నాయి. మీరన్నా హాయిగా కడుపునిండా తినండి" అంటూ ఆ చేపను తీసుకోనొచ్చి ఆమె చేతిలో పెట్టి వెళ్ళిపోయింది. రైతు పెండ్లాం సంబరంగా ఆ చేపను గూడా బాగా కడిగి కత్తిపీటతో మధ్యకు కోసింది. అంతే... ఇంకేముంది



దాని కడుపులో పొద్దున పోగొట్టుకున్న వజ్రం తళతళతళ మెరుస్తా కనబడింది. అది చూసి ఆమె సంబరంగా కప్పెగిరిపోయేటట్టు కెవ్వున కేక పెట్టింది. ఆ అరుపుకు అదిరిపడి ఇంట్లోవున్న అందరూ పరుగెత్తుకొని అక్కడికి వచ్చినారు. గూట్లో పెట్టిన వజ్రం చేప కడుపులోకెట్లా పోయిందో వాళ్ళకు అస్సలు అర్థం కాలేదు. వజ్రాల వ్యాపారస్తులు దాన్ని చూసి "నీ మంచితనమే మరలా వజ్రాన్ని నీ దగ్గరికి చేర్చింది. ఇట్లాంటి విచిత్రాన్ని, నీలాంటి అదృష్టవంతున్ని ఈ లోకంలో మేమెప్పుడూ చూడలేదు" అంటూ బాగా మెచ్చుకున్నారు.

## Jokes Story

**Mouthology - Moral Stories**



A Professor was traveling by boat. On his way he asked the sailor:'Do you know Biology, Ecology, Zoology, Geography, physiology?'
The sailor said no to all his questions.
Professor: What the hell do you know on earth. You will die of illiteracy.

After a while the boat started sinking. The Sailor asked the Professor, do you know swiminology & escapology from sharkology?
The professor said no.



Sailor: 'Well, sharkology & crocodilogy will eat your assology, headology & you will dieology because of your mouthology.




The first known use of elephant in the room was in 1985.
The metaphor has been mixed, on occasion, with the metaphor of the elephant in the room.

The expression "elephant in the room", sometimes also "elephant in the living room", means "a big issue everyone is aware of, but which is being ignored, because everybody finds discussion about it uncomfortable". The rationale behind the idiom is that an elephant in a (living) room would be impossible to overlook, but people in the room can nevertheless choose to behave as if the elephant was non-existent.

One morning, Ananya found an elephant in her room.
"Look!" she called. "There's an elephant in my room!"
"No there isn't," her mother called back. "Elephants don't live in houses. Everybody knows that."
The elephant yawned.
At breakfast, Ananya's dad asked her to pass the milk.
"I can't," said Ananya. "The elephant drank it all."
"There isn't an elephant," said her dad. "Elephants don't live in the city. Everybody knows that."
The elephant burped.
At school, the teacher grumbled, "What's wrong with this chalkboard? It's all wrinkly!"
"That's not the chalkboard. That's my elephant!" said Ananya.
"There are no elephants at school," said the teacher. "Everybody knows that."
The elephant ate the teacher's sandwiches.
At break-time, the elephant followed Ananya to the playground.
He knocked over the swings by mistake.
"Go away!" said Ananya. "You're not real and you shouldn't be here! Everybody knows that!"
The elephant drooped. He walked away, wiping his eyes with his trunk.

After school, Ananya couldn't see the elephant anywhere.
"Elephant!" she called. "Where are you?"
Ananya went home without him.
She felt lonely.
So she went outside, and sat on the steps, and waited.
And waited. And waited.

And then ... she saw a trunk.
And tusks.
And ears.
The elephant was coming down the road!

She ran up and hugged him.
"I'm sorry," she said. "I didn't mean it!
I know you're real. You're my elephant."

The elephant lifted her up and put her on his back, and she rode down the street.
She waved to her neighbours.
"Hello, Mr. Sunil! Hello, Mrs. Sunil!"
"Look at Ananya!" said Mr. Sunil. "How did she get up there? Maybe she grew!"
"Don't be silly," said Mrs. Sunil. "Little girls don't grow that high. Everybody knows that."

The elephant took Ananya to the lake, and she slid down his trunk like it was a slide.
"Wheeeee!" she shrieked.
They played all afternoon, laughing and splashing and spraying each other with water.

That night, the elephant tucked her into bed.

"Good night, Elephant," said Ananya. "Thank you for a lovely day."
He patted her head and curled up to sleep outside her window. "Elephants are the best friends in the world," Ananya said to herself. "Nobody knows that, except for me and my elephant."

What does elephant in the room phrase mean?
an obvious major problem or issue that people avoid discussing or acknowledging.

If you say there is an elephant in the room, you mean that there is an obvious problem or difficult situation that people do not want to talk about.
Throughout our deliberations, the elephant in the room was the State Govt Employees who had lost all or part of their D A.
The truth then becomes the elephant in the room; no matter how obvious it is, the people most affected pretend to others and to themselves that it is not so.

These gigantic, majestic beings are traditionally considered symbols of good luck, nobility, wisdom, fertility, and protection. All across the world, the elephant has long **been** considered a sacred animal, although the spiritual symbolism of elephants changes slightly from culture to culture.

.......

***Surya Prakash Susarla, S.A. (Eng), ZPHS, K.P. Puram, Yelamanchilil, Anakapalli dt.***

## *Children as Reflective Practitioners* ....G.G.S.Nageswara Rao

Here with I share an experience of two teachers from a government primary School in Karnataka from an article published in the Learning Curve magazine by Azim Premji University.



The teachers have created a skit that portrayed children as workers in a railway station and post office and doctors in a government hospital. While creating the skit, the children focused on the aspects of cleanliness and hygiene in the hospital and their conviction that a hospital should help people.



The teachers took the children to the local hospital and the railway station and the children were shocked when



they saw that these places were not as clean as they had imagined in the classroom. The teachers asked them to observe carefully and reflect on why these places were not kept clean. Back in the school, the children's response was that people did not feel they owned these places, they thought that the hospital and the railway station did not belong to them.




This helped the teachers to initiate thinking among their children about owning their school. It was surprising how, when they understood this idea, the children started to keep their school premises neat and clean and even asked the adults to stop dumping garbage in their school premises. This sense of ownership made them actual 'citizens' of their school.

# 'దేనిపైన భక్తి'? - కథ

ఒక రాజ్యంలో ఒకరాజు ఉండేవాడు. అతడికి న్యాయం అంటే చాలా ఇష్టం, అందరి కష్ట సుఖాలు తెలుసుకొని మంచిగా పరిపాలన కొనసాగించేవాడు. ప్రజలంటే చాలా వాత్సల్యము కలవాడు. ధర్మ స్వభావం కలవాడు. అతడు నిత్యం భగవంతుడిని ఎంతగానో ప్రార్ధించేవాడు. రోజు చాలా శ్రద్ధగా భగవంతుని పూజ, స్మరణం, నామజపం చేసుకునే వాడు.

ఒకరోజు భగవంతుడు ఆ రాజుకి ప్రసన్నుడై అతడికి దర్శనం ఇచ్చి ఇట్లా అన్నాడు. "రాజా, నీ భక్తిని మెచ్చుకోలేక పోతున్నాను, నేను చాలా సంతోషపడ్డాను. నీకు ఏదైనా కోరిక ఉంటే చెప్పు." అప్పుడు ప్రజలంటే ఎంతో ప్రేమగల ఆ రాజు ఇట్లా అన్నాడు.

"భగవాన్, నా దగ్గర నీవిచ్చిన సిరి సంపదలన్నీ ఉన్నాయి. నీ కృపవల్ల నా రాజ్యంలో అన్ని సుఖ సంతోషాలు ఉన్నాయి. అయినప్పటికి నాకు ఒకటే కోరిక! ఏంటంటే మీరు నాకు కనిపించినట్టే, మీ దర్శన భాగ్యంతో నన్ను ధన్యుణ్ణి చేసినట్టే, నా రాజ్యంలోని ప్రజలందరినీ కూడా కృపతో మీ దర్శన భాగ్యంతో ధన్యులను చేయండి. వారికి మీ దర్శనాన్ని ఇవ్వండి మహాప్రభు.."

భగవంతుడు రాజును చూసి "ఇది సంభవం కాదు కదా.." అని ఏదో చెప్పబోయాడు. కాని రాజు మాత్రం చాలా పట్టుబట్టి "ఈ కోరికను తీర్చవలసిందే స్వామి" అన్నాడు. భగవంతుడు చివరకు తన ప్రియ భక్తుడికి లొంగక తప్పలేదు. ఆయన చివరకు ఇలా అన్నాడు "సరే, రేపు నీ ప్రజలందరిని తీసుకుని ఆ కొండ దగ్గరకు రా! నేను ఆ కొండమీద అందరికీ దర్శనమిస్తాను." అప్పుడు రాజు అది విని చాలా ప్రసన్నుడై, భగవంతుడికి ఎంతో ధన్యవాదాలు చెప్పుకుని, మరుసటిరోజు తన నగరంలో దండోరా వేయించాడు.

"రేపు అందరు కొండ దగ్గరకు రాజుగారితో పాటు వచ్చి చేరవలసిందేనని, అక్కడ మీకందరికి కూడా ఆ భగవంతుడు దర్శనం ఇస్తాడు, ఇది రాజుగారి ఆజ్ఞ!" రెండవ రోజు రాజుగారు తన ప్రజలందరిని తీసుకుని కొండవైపు నడవడం ప్రారంభించాడు, నడుస్తూ నడుస్తూ ఉండగా కొండ దారిలో ఒకచోట రాగి నాణేల నిధి కనిపించింది. ప్రజలలో కొంతమంది అటువైపు పరిగెత్తటం మొదలుపెట్టారు. అప్పుడు జ్ఞాని అయిన ఆ రాజు వారి అందరిని సమాధానపరచి, "అటువైపు ఎవరు దృష్టి పెట్టవద్దు, ఎందుకంటే.. మీరు అందరూ భగవంతుడిని కలవటానికి వెళ్తున్నారు. ఈ రాగి నాణాల వెనకాలపడి, మీ అదృష్టాన్ని కాలతన్ను కోకండి." అన్నాడు. కానీ లోభం ఆశవల్ల వశీభూతులైన ప్రజలు కొంతమంది రాగి నాణేల దగ్గరే ఆగిపోయి ఆనాణేలను మూటకట్టుకుని తిరిగి తమ ఇంటివైపు వెళ్ళిపోయారు. వాళ్ళు మనసులో ఇలా అనుకున్నారు 'మొదట ఈ రాగి నాణాలను ఇంటికి చేర్చుకుందాము. భగవంతుడిని మనం తర్వాతైనా చూసుకోవచ్చు కదా' అని!

రాజు మాత్రం ముందుకు సాగాడు.

కొంతదూరం పోయాక అందరికి ఒకచోట వెండి నాణేల కొండ నిధి కనిపించింది. మిగిలిన ప్రజలలో కొందరు అటువైపు పరిగెత్తారు.

వెండి నాణేలను మూట కట్టుకుని ఇంటివైపు వెళ్ళిపోయారు. వాళ్ళకు ఈ అవకాశం మళ్ళీ మళ్ళీ దొరకదు అని అనిపించింది. 'వెండి నాణేలు మళ్ళీ దొరుకుతాయో లేదో తెలియదు, భగవంతుడు అయితే మళ్ళీ అయినా దొరుకుతాడు కదా!' అనిపించింది.

ఈ విధంగా కొంత దూరం వెళ్లిన తర్వాత అందరికి విచిత్రంగా బంగారపు నాణేల నిధి కనిపించింది. ప్రజలలో ఇక మిగిలినవారంతా, రాజు బంధువులతో సహా అటువైపే ఆశగా పరుగెత్తడం మొదలుపెట్టారు. వాళ్ళు కూడా ఇతరులలాగే ఈ నాణేలను మూటలు కట్టుకొని సంతోషంగా తిరిగి చూడకుండా వెళ్ళిపోయారు. ఇంక కేవలం రాజు, రాణి మిగిలారు. రాజుగారు రాణితో అన్నాడు. "చూడు, ఈ ప్రజలు ఎంత ఆశపోతులో...! భగవంతుడి నిజ దర్శనం లభించటం అంటే ఎంత గొప్ప విషయమో వీరికి తెలియటంలేదు! భగవంతుని ఎదుట ఈ మొత్తం ప్రపంచంలోని ధనమంతా కూడా ఒకలెక్కకాదే!" నిజమేనని రాణి కూడా రాజుగారి మాటలను సమర్థించింది. వారిద్దరు ముందుకు సాగారు.

కొంతదూరం వెళ్లాక రాణికి, రాజుకు ఏడురంగులలో దగదగ మెరుస్తూ వజ్రాల నిధి కనిపించింది. ఇక రాణిగారు కూడా వాటిని చూసిన తర్వాత ఆగలేకపోయింది. ఆమె వజ్రాల పట్ల ఆకర్షణ వల్ల అటువైపు పరిగెత్తి, వజ్రాలన్నింటినీ మూట కట్టుకోవటం ప్రారంభించి, "మీరు త్వరగా వెళ్ళండి, నేను మీరు వచ్చేలోపు వీటన్నింటిని పోగుచేసి ఉంచుతాను" అంది.

అదిచూసి రాజు ఎంతో బాధపడ్డాడు. మనసు విరక్తి చెంది, చాలా బరువైన మనసుతో ఒక్కడే ఒంటరిగా ముందుకు సాగాడు. నిజంగా అక్కడ భగవంతుడు నిలబడి ఉన్నాడు. రాజును చూస్తూనే భగవంతుడు చిరునవ్వుతో అడిగాడు. "ఎక్కడ ఉన్నారు నీ ప్రజలు, నీ యొక్క బంధువులు? నేను ఎప్పటి నుంచో.. ఇక్కడే నిలబడి మీ అందరికోసం ఎంతో ఆత్రుతతో ఎదురు చూస్తూ ఉన్నాను."

రాజుగారు చాలా సిగ్గుతో, భగవంతుని ముందు తలదించుకున్నాడు.

ఇది చూసి అప్పుడు భగవంతుడు రాజుకు ఈ విధంగా వివరించాడు. "ఓ రాజా, ఎవరైన సరే తమ జీవితంలో భౌతిక సంసారిక లాభాలను నాకంటే ఎక్కువ అని వారు భావిస్తారో వారికి ఎప్పటికి నేను లభించను, కనిపించను! వారు నా స్నేహాన్ని కానీ కృపను కానీ ఎన్నటికీ పొందలేరు!" ఎవరైనా సరే తమ మనస్సు, బుద్ధి, అంతరాత్మతో భగవంతున్ని శరణు వేడుతారో, ఎవరు తమ లౌకిక మోహాలన్నింటినీ విడిచి, ఇష్టంతో భక్తితో భగవంతున్ని కొలుస్తారో, వారు అన్ని కర్మల నుండి విముక్తులై మోక్షాన్ని పొందుతారు.



# భారత వైతాళికుడు డా. బి.ఆర్. అంబేద్కర్

బాబాసాహెబ్ అంబేద్కర్‌గా ప్రసిద్ది చెందిన భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ ఆధునిక భారతదేశానికి స్థాపకుడు. ప్రతి భారతీయుడికి ఆయన ఆదర్శం. అన్ని సామాజిక మరియు ఆర్థిక లోపాలు ఉన్నప్పటికీ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మారారు.

అతను తన ప్రారంభ జీవితంలో కుల వివక్ష మరియు అంటరానితనానికి గురైనప్పటికీ, అతను తన హక్కుల కోసం పోరాడాడు మరియు విజయాల ఎత్తులను సాధించడానికి పోరాడాడు మరియు కుల వివక్ష మరియు అంటరానితనం యొక్క అనేక మంది బాధితుల గొంతుకగా మారాడు. మహిళలతో సహా అట్టడుగు వర్గాల హక్కుల కోసం ఆయన నిలిచారు. అతను అంటరాని మరియు ఇతర వెనుకబడిన కులాల ప్రజల ప్రతినిధి. అతను దోపిడీకి గురైన ప్రజల రక్షకుడు మరియు కుల మరియు మతపరమైన అడ్డంకుల నుండి సమానత్వ విముక్తి కోసం నిరంతర ప్రయత్నాలు చేశాడు.

అతను ప్రజల సమగ్ర అభివృద్ధి మరియు శ్రేయస్సులో ముఖ్యమైన పాత్ర పోషించిన ఆధునిక భారతీయ పౌరుడు. అతను విద్య యొక్క ప్రాముఖ్యతను కూడా గ్రహించాడు మరియు వెనుకబడిన తరగతులను విద్యావంతులను చేయడానికి మరియు సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపేలా ప్రభావితం చేసాడు. అతను న్యాయనిపుణుడు, రాజకీయవేత్త, ఆర్థికవేత్త, మానవతావాది, రచయిత, తత్వవేత్త మరియు అన్నింటికంటే సామాజిక సంస్కర్త. అతను స్వతంత్ర భారతదేశానికి మొదటి న్యాయ మంత్రి. అతను భారతదేశ చరిత్రలో ఒక పురాణ వ్యక్తిత్వం మరియు మన జాతికి నిజమైన హీరో.

డా. బిఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 న మధ్యప్రదేశలోని మౌ గ్రామంలో తండ్రి రామ్ జీ మాలో జీ సత్పాల్, తల్లి సీమాబాయి కి జన్మించాడు. అంబేద్కర్ దళిత కులానికి చెందడంతో చిన్నప్పటి నుండే కులవ్యవస్థ అకృత్య రూపాన్ని చూశారు. అంబేద్కర్ తండ్రి రామ్జీ బ్రిటీష్ సైన్యంలోని మౌ కంటోన్మెంట్ లో సైనికుడిగా బాధ్యతలు చేపట్టేవారు.

దళితుడు కావడంచేత అంబేద్కర్ కు పాఠశాలలో చేదు అనుభవాలు ఎదురయ్యాయి. క్లాస్ కు వెళ్లినా తరగతి బయటే కూర్చోబెట్టేవారు. దాహం వేస్తే పాఠశాల ప్యూన్ దూరం నుండి నీరు పోసేవారు. అంబేద్కర్ స్కూలింగ్ కాలేజీ విద్య మంచి మార్కులతో పూర్తి చేయడంతో అప్పటి బరోడా రాజు గాయిగ్వార్ అంబేద్కర్ కు చదవడానికి స్కాలర్షిప్ ను అందించారు. ఈ స్కాలర్షిప్ తో అంబేద్కర్ అమెరికా, బ్రిటెన్, జర్మనీలో చదువుకున్నారు. కులవ్యవస్థపై అంబేద్కర్ చాలా పోరాటం చేశారు. బావిలో నీళ్లు తాగడానికి అప్పుడు దళితులకు హక్కు ఉండేది కాదు. అంబేద్కర్ ప్రజలతో వెళ్లి నేరుగా పోరాటం చేసి నీరు తాగే హక్కు మాకు కూడా ఉందని పోరాడేవారు. ఉప్పు సత్యాగ్రహం కంటే ముందే నిమ్న కులాలకు త్రాగే నీటికోసం అంబేద్కర్ చేసిన పోరాటమును చరిత్రకారులు మరుగున పడేసారు. త్రాగే నీటికోసం స్వదేశీయులతోనేపోరాడవలసివచ్చింది.



Chavdar Tank of Mahad, in Raigad District. The celebrated battlefield of the first struggle led by Dr. Ambedkar for enforcing the rights of the Untouchables to access the public places.


1927లో మార్చి 20 న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహారాష్ట్రలోని మహద్‌లోని చావ్దార్/చౌదర్ ట్యాంక్ నుండి నీటిని తాగడం ద్వారా శాంతియుత సత్యాగ్రహానికి నాయకత్వం వహించాడు, అదే నీటి నుండి దళితులు (అప్పుడు అంటరానివారుగా పిలవబడే) నీటిని తాగడానికి నిరాకరించిన కుల హిందువులకు వ్యతిరేకంగా మహారాష్ట్ర మరియు గుజరాత్‌ల నుండి 2500 మంది ప్రతినిధులు ఊరేగింపుగా చావదార్ ట్యాంకు వద్దకు వెళ్లి అందులోని నీరు తాగాలని సదస్సులో నిర్ణయించారు. మార్చి 20 న, బాబాసాహెబ్ వేలాది మంది హాజరైన వారితో కలిసి చావదార్ ట్యాంక్ వద్దకు మార్చ్‌ను నడిపించారు మరియు దాని నుండి నీరు త్రాగారు. దీంతో దళితులు స్థానిక వీరేశ్వరాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారనే ప్రచారం సాగింది. చాలా మంది ప్రతినిధులపై అగ్రవర్ణ

హిందువులు తమ గ్రామాలకు తిరిగి వెళుతుండగా, మరికొందరు తిరిగి వచ్చిన తర్వాత వారిపై తీవ్రంగా దాడి చేశారు.

ట్యాంక్ తమ వ్యక్తిగత ఆస్తి అని పేర్కొంటూ కుల హిందువులు బాబాసాహెబ్‌పై సివిల్ కేసు పెట్టారు. వారు ఆవు పేడ మరియు ఆవు మూత్రాన్ని ఉపయోగించి ట్యాంక్‌ను "శుద్ధి" చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. కానీ బాబాసాహెబ్ మరియు అతని అనుచరులు వెనక్కి తగ్గలేదు. భారతదేశంలో ఇప్పుడు మార్చి 20 ని సామాజిక సాధికారత దినం (Social Empowerment Day) గా పాటిస్తున్నారు. ఈ సత్యాగ్రహంలో భాగంగా డిసెంబరు 26-27 తేదీల్లో మరో సదస్సుకు ప్లాన్ చేశారు. బాబాసాహెబ్ మరియు అతని అనుచరులు చావ్దార్ ట్యాంక్ వద్దకు వెళ్లకుండా మహద్ సివిల్ కోర్టు నిషేధం విధించినప్పటికీ, అతను సదస్సులో ప్రసంగించడానికి అనుమతించబడ్డాడు. డిసెంబరు 25 న, మనుస్మృతి, హిందూ చట్టాల ప్రతులను నిరసనగా దహనం చేశారు. డిసెంబర్ 25 ని ఇప్పుడు మనుస్మృతి దహన్ దివస్‌గా పాటిస్తున్నారు. మహాత్మా గాంధీకి అంబేద్కర్ కు కులం విషయంలో కొంత విభేదాలు ఉండేవి. గాంధీ కులవ్యవస్థను సమర్థిస్తున్నారని, కాంగ్రెస్ గాంధీ అంటరాని వాళ్ల కోసం ఏమేమి చేసిందో ఎన్నో వ్యాసాలు రాసేవారు. 1947 భారత దేశ మొదటి న్యాయవాద శాఖ మంత్రిగా నియమితులయ్యారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ కీలకపాత్రను పోషించారు. అయితే ప్రభుత్వంలోనే, కాంగ్రెస్ లోనే ఆయనకు కొందరు వ్యతిరేకంగా పనిచేసేవారు, దీనికి నిరసనగా అంబేద్కర్ న్యాయవాద్ శాఖకు 1951 లో రిజైన్ చేశారు. చిన్న వయసు నుంచే అంబేద్కర్ కు బౌద్ధంపై ఆసక్తి ఎక్కువ. అందుకే 1956, అక్టోబర్ 14 న అంబేద్కర్ హిందూ మతాన్ని వీడి బౌద్ధాన్ని స్వీకరించారు. అంబేద్కర్ బౌద్ధం స్వీకరించేటప్పుడు వారితో మరో 2 లక్షల మంది బౌద్ధాన్ని స్వీకరించారు. బౌద్ధం ప్రాముఖ్యాన్ని చెబుతూ అంబేద్కర్ "The Buddha and His Dhamma" అనే పుస్తకాన్ని కూడా రచించారు. డిసెంబర్ 6, 1956 న అంబేద్కర్ ఈ లోకాన్ని విడిచి వెళ్లారు. భారత రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటుకు ఆర్థికవేత్త అంబేద్కర్ ఆలోచనలే బాటలు వేశాయి.



విద్యార్థి దశలో, కేవలం 32 ఏళ్ల వయసు ఉన్నపుడు డా. అంబేద్కర్ రాసిన ఓ పుస్తకం భారత ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభంగా నిలిచింది. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో డాక్టరేట్ డిగ్రీ కోసం ఆయన చేసిన పరిశోధనే ఈ పుస్తకం రూపంలో ఆవిష్కృతమయింది. ఆ పరిశోధన సారాంశం ఆధారంగా రాసి 1923 లో లండన్‌లో వెలువరించిన "ద ప్రాబ్లం ఆఫ్ రూపీ" పుస్తకం భారత, బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థలు బలపడడానికి సహకరించింది. దీనిపై జరిగిన చర్చల అనంతర కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు బాటలు పరిచాయి. భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ అందరికీ తెలుసు. భారత సమాజంలోని కులవయ్‌వస్థ కారణంగా శతాబ్దాలపాటు అణగారిన దళిత వర్గాల్లో చైతన్యం నింపిన నాయకునిగానూ ఆయన పరిచయమే. ఇంతటి విపల్‌వాన్ని ఒంటి చేత్తో నడిపించినందుకు ఆయనను "మహా మానవ్" అని ప్రజానీకం ఆప్యాయంగా పిలుచుకుంటుంది. అంబేద్కర్ వ్యక్తిత్వం విశ్వవ్యాపితం. మతం, మానవ వికాసం, సామాజిక శాస్త్రాలు, రాజనీతి శాస్త్రం.. ఇలా అన్నింటిలోనూ ఆయన మేధాశక్తి అపారమైనది. అయితే ఆయన రచనలు, ప్రసంగాలను పరిశీలిస్తే ఆయన హృదయానికి, ఆలోచనలకు దగ్గరగా ఉన్నది ఆర్థిక శాస్త్రం మాత్రమేనని అర్థమవుతుంది. రాజ్యాంగ నిర్మాత, కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట యోధుడు అని చెప్పిన తరువాత మాత్రమే అంబేద్కర్ ను ఆర్థికవేత్త అని ప్రస్తావిస్తుంటారు. కానీ, ఆర్థిక సిద్ధాంతాలే, దశాబ్దాల పాటు కొనసాగిన ఆయన రాజకీయ జీవితంపై ఎక్కువ ప్రభావం చూపాయి. ఆయన ఆలోచనలు దేశ ఆర్థిక వ్యవస్థకు మార్గదర్శనం చేశాయి. మరీ ముఖ్యంగా దేశంలో అన్ని ఆర్థిక కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ఓ కేంద్రీయ బ్యాంకు ఉండాలన్న ప్రతిపాదనకు అంబేద్కర్ ఆలోచనలు, పరిశోధనలే మార్గదర్శనం చేశాయి. అయితే ఆయన పడ్డ ఈ శ్రమకు, ఆలోచనలకు ఇంతవరకు అంతగా గుర్తింపు లభించలేదు. భారతీయ రిజర్వు బ్యాంకు ఏర్పాటుకు బ్రిటీషు పాలనలోనే పెద్ద స్థాయిలో మేధామథనం జరిగింది. ఈ ప్రక్రియలో అంబేడ్కర్‌ది క్రియాశీల పాత్ర. భారతీయ కరెన్సీపై ఆయన చేసిన సైద్ధాంతిక, ఆచరణాత్మక విశ్లేషణ రిజర్వు బ్యాంకు స్థాపనలో నిర్ణయాత్మక పాత్ర పోషించినట్టు ఆర్థిక శాస్త్రవేత్తలు విశ్వాసిస్తున్నారు.



# సామాజిక సంస్కరణల జ్యోతి మహాత్మ జ్యోతిరావు గోవిందరావు పూలే

జ్యోతిరావు గోవిందరావు పూలే 1827లో ఏప్రిల్ 11 న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు. అతని తండ్రి గోవిందరావు పూనాలో కూరగాయలు వ్యాపారి. జ్యోతిరావు కుటుంబం 'మాలి' కులానికి చెందినది మరియు వారి అసలు బిరుదు 'గోర్హే'. మాలిలను బ్రాహ్మణులు తక్కువ కులంగా పరిగణించారు మరియు సామాజికంగా దూరంగా ఉంచారు. జ్యోతిరావు తండ్రి, మేనమామలు పూల వ్యాపారులుగా పని చేయడంతో ఆ కుటుంబానికి `పూలే' అనే పేరు వచ్చింది. జ్యోతిరావుకు తొమ్మిది నెలల వయస్సు ఉన్నప్పుడే తల్లి మరణించింది.

జ్యోతిరావు తెలివైన కుర్రాడు కానీ ఇంట్లో ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో చిన్నతనంలోనే చదువు ఆపేయాల్సి వచ్చింది. కుటుంబ పొలంలో పని చేస్తూ తండ్రికి సహాయం చేయడం ప్రారంభించాడు. బాల ప్రాడిజీ ప్రతిభను గుర్తించిన పొరుగువాడు అతనిని పాఠశాలకు పంపమని అతని తండ్రిని ఒప్పించాడు. 1841 లో, జ్యోతిరావు పూనాలోని స్కాటిష్ మిషన్స్ హైస్కూల్లో అడ్మిషన్ పొందాడు మరియు 1847 లో తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేశాడు. అక్కడ సదాశివ్ బల్లాల్ గోవాండే అనే బ్రాహ్మణుడిని కలిశాడు, అతను తన జీవితాంతం సన్నిహిత మిత్రుడిగా ఉన్నాడు. కేవలం పదమూడేళ్ల వయసులో, జ్యోతిరావుకు సావిత్రీబాయితో వివాహం జరిగింది.

*సామాజిక ఉద్యమాలు*

1848 లో, ఒక సంఘటన కుల వివక్ష యొక్క సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా జ్యోతిబా యొక్క అన్వేషణను రేకెత్తించింది మరియు భారతీయ సమాజంలో ఒక సామాజిక విప్లవాన్ని ప్రేరేపించింది. అగ్రవర్ణ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన తన స్నేహితుల్లో ఒకరి వివాహానికి హాజరు కావాల్సిందిగా జ్యోతిరావును ఆహ్వానించారు. అయితే పెళ్లిలో పెళ్లికొడుకు బంధువులు జ్యోతిబా పుట్టింటికి వచ్చారని తెలిసి ఆమెను అవమానించారు. జ్యోతిరావు వేడుక నుండి నిష్క్రమించి, ప్రబలంగా ఉన్న కుల వ్యవస్థ మరియు సామాజిక ఆంక్షలను సవాలు చేయాలని నిర్ణయించుకున్నారు. సాంఘిక మెజారిటీ ఆధిపత్యం యొక్క చుక్కానిని అవిశ్రాంతంగా కొట్టివేయడాన్ని అతను తన జీవిత పనిగా చేసుకున్నాడు మరియు ఈ సామాజిక లేమికి గురైన మానవులందరి విముక్తిని లక్ష్యంగా చేసుకున్నాడు.

థామస్ పైన్ యొక్క ప్రసిద్ధ పుస్తకం 'ది రైట్స్ ఆఫ్ మ్యాన్' చదివిన తరువాత, జ్యోతిరావు అతని ఆలోచనలచే బాగా ప్రభావితమయ్యాడు. సాంఘిక దురాచారాలను ఎదుర్కోవడానికి స్త్రీలు మరియు నిమ్న కులాల ప్రజల జ్ఞానోదయం ఒక్కటే పరిష్కారమని ఆయన విశ్వసించారు. మహిళా విద్య దిశగా ప్రయత్నాలు మహిళలు మరియు బాలికల కు విద్యాహక్కు కల్పించాలనే జ్యోతిబా తపనకు ఆయన భార్య సావిత్రిబాయి పూలే మద్దతు ఇచ్చారు. ఆ సమయంలో అక్షరాస్యులైన కొద్దిమంది మహిళల్లో ఒకరైన సావిత్రీబాయికి ఆమె భర్త జ్యోతిరావు ద్వారా చదవడం, రాయడం నేర్పించారు. 1851 లో జ్యోతిబా బాలికల పాఠశాలను స్థాపించి పాఠశాలలో బాలికలకు చదువు చెప్పమని తన భార్యను కోరాడు. తరువాత, అతను బాలికల కోసం మరో రెండు పాఠశాలలను మరియు అట్టడుగు కులాల కోసం, ముఖ్యంగా మహర్‌లు మరియు మాంగ్‌ల కోసం ఒక స్థానిక పాఠశాలను ప్రారంభించాడు.

జ్యోతిబా వితంతువుల దయనీయ పరిస్థితులను గ్రహించి, యువ వితంతువుల కోసం ఒక ఆశ్రమాన్ని

స్థాపించి, చివరికి వితంతు పునర్వివాహ ఆలోచనకు న్యాయవాదిగా మారింది.

అతని కాలంలో, సమాజం పితృ స్వామ్యమైనది మరియు మహిళల స్థానం చాలా అధ్వాన్నంగా ఉండేది. ఆడ శిశుహత్య అనేది ఒక సాధారణ సంఘటన మరియు బాల్య వివాహం కూడా, పిల్లలు కొన్నిసార్లు చాలా పెద్ద వయసులో ఉన్న పురుషులతో వివాహం చేసుకున్నారు. ఈ మహిళలు యుక్త వయస్సు రాకముందే తరచుగా వితంతువులుగా మారారు మరియు వారికి కుటుంబ మద్దతు లేకుండా పోయారు. జ్యోతిబా వారి దుస్థితిని చూసి బాధపడ్డాడు మరియు సమాజం యొక్క క్రూరమైన చేతుల్లో నశించకుండా ఈ దురదృష్టవంతుల ఆత్మలకు ఆశ్రయం కల్పించడానికి **1854**లో అనాథాశ్రమాన్ని స్థాపించారు.

*కుల వివక్ష నిర్మూలన దిశగా ప్రయత్నాలు*

జ్యోతిరావు సనాతన బ్రాహ్మణులు మరియు ఇతర అగ్రవర్ణాలపై దాడి చేసి వారిని "కపటవాదులు"గా అభివర్ణించారు. అతను అగ్రవర్ణ ప్రజల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేశాడు మరియు "రైతులు" మరియు "శ్రామికవర్గం" వారిపై విధించిన ఆంక్షలను ధిక్కరించాలని కోరారు.

అతను తన ఇంటిని అన్ని కులాలు మరియు నేపథ్యాల ప్రజలకు తెరిచాడు. అతను లింగ సమానత్వాన్ని విశ్వసించేవాడు మరియు అతను తన అన్ని సామాజిక సంస్కరణ కార్యకలాపాలలో తన భార్యను పాల్గొనడం ద్వారా తన నమ్మకాలను ఉదహరించాడు. రాముడు వంటి మతపరమైన చిహ్నాలను బ్రాహ్మణులు దిగువ కులాన్ని లొంగదీసుకునే సాధనంగా అమలు చేస్తారని అతను నమ్మాడు.

జ్యోతిరావు కార్యకలాపాలపై సమాజంలోని సనాతన బ్రాహ్మణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజం యొక్క నియమాలు మరియు నిబంధనలను ఉల్లంఘించినందుకు వారు అతనిని నిందించారు. క్రిస్టియన్ మిషనరీల తరపున ఆయన వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపించారు. కానీ జ్యోతిరావు గట్టిగానే ఉండి ఉద్యమాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. ఆసక్తికరమైన విషయమేమిటంటే, జ్యోతిరావుకు కొంతమంది బ్రాహ్మణ స్నేహితులు మద్దతు ఇచ్చారు, వారు ఉద్యమం విజయవంతం కావడానికి తమ మద్దతును అందించారు.

సత్య శోధక్ సమాజ్ **1873** లో, జ్యోతిబా పూలే సత్య శోధక్ సమాజ్ (సత్యాన్ని కోరేవారి సంఘం) ని స్థాపించారు. సమానత్వాన్ని ప్రోత్సహించే సంస్కరణను పునర్నిర్మించడానికి మాత్రమే అతను ఇప్పటికే ఉన్న నమ్మకాలు మరియు చరిత్ర యొక్క క్రమబద్ధమైన పునర్నిర్మాణాన్ని చేపట్టాడు. హిందువుల ప్రాచీన పవిత్ర గ్రంథాలైన వేదాలను జ్యోతిరావు తీవ్రంగా ఖండించారు. అతను అనేక ఇతర పురాతన గ్రంథాల ద్వారా బ్రాహ్మణిజం యొక్క చరిత్రను గుర్తించాడు మరియు సమాజంలోని "శూద్రులు" మరియు "అతిశూద్రులను" అణచివేయడం ద్వారా వారి సామాజిక ఆధిపత్యాన్ని కొనసాగించడానికి దోపిడీ మరియు అమానవీయ చట్టాలను రూపొందించడానికి బ్రాహ్మణులను బాధ్యులను చేశాడు. సత్య శోధక్ సమాజ్ యొక్క ఉద్దేశ్యం కుల వివక్ష నుండి సమాజాన్ని కలుషితం చేయడం మరియు బ్రాహ్మణులు కలిగించే కళంకాల నుండి అణగారిన అట్టడుగు కులాల ప్రజలను విముక్తి చేయడం. బ్రాహ్మణులచే నిమ్న కులాలు మరియు అంటరానివారిగా పరిగణించబడే ప్రజలందరికీ వర్తించేలా 'దళితుల' అనే పదాన్ని రూపొందించిన మొదటి వ్యక్తి జ్యోతిరావు పూలే. సమాజ్‌లో సభ్యత్వం కులం మరియు తరగతితో సంబంధం లేకుండా అందరికీ అందుబాటులో ఉంటుంది. కొన్ని వ్రాతపూర్వక రికార్డులు వారు సమాజ్ సభ్యులుగా యూదుల భాగస్వామ్యాన్ని స్వాగతించారని మరియు **1876** నాటికి 'సత్య శోధక్ సమాజ్' **316** మంది సభ్యులతో ప్రగల్భాలు పలికిందని సూచిస్తున్నాయి. **1868** లో, జ్యోతిరావు మానవులందరి పట్ల తనకున్న ఆలింగన వైఖరిని ప్రదర్శించడానికి తన ఇంటి బయట ఒక సాధారణ స్నానపు తొట్టిని నిర్మించాలని నిర్ణయించుకున్నాడు మరియు వారి కులాలతో సంబంధం లేకుండా అందరితో కలిసి భోజనం చేయాలని కోరుకున్నాడు.

*మరణం*

జ్యోతిబా పూలే తన జీవితమంతా బ్రాహ్మణుల దోపిడీ నుండి అంటరానివారి విముక్తి కోసం అంకితం చేశారు. అతను సామాజిక కార్యకర్త మరియు సంస్కర్తగానే కాకుండా వ్యాపారవేత్త కూడా. అతను మునిసిపల్ కార్పొరేషన్‌కు సాగుదారు మరియు కాంట్రాక్టర్ కూడా. అతను **1876** మరియు **1883** మధ్య పూనా మునిసిపాలిటీకి కమీషనర్‌గా పనిచేశాడు. జ్యోతిబా **1888** లో పక్షవాతానికి గురై పక్షవాతానికి గురయ్యారు. **1890** నవంబర్ **28**న గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే కన్నుమూశారు.

*జ్ఞాపకార్థం*

జ్యోతిబా జీవిత చరిత్రను ధనంజయ్ కీర్ 1974 లో 'మహాత్మా జ్యోతిభా పూలే: మన సామాజిక విప్లవ పితామహుడు' పేరుతో రాశారు. పూణేలోని మహాత్మా పూలే మ్యూజియం గొప్ప సంస్కర్త గౌరవార్థం ఏర్పాటు చేయబడింది. మహారాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం నగదు

రహిత చికిత్స పథకం అయిన మహాత్మా జ్యోతిబా పూలే జీవందాయిని యోజనను ప్రవేశపెట్టింది. మహాత్ముని యొక్క అనేక విగ్రహాలు స్థాపించబడ్డాయి, అలాగే అనేక వీధి పేర్లు మరియు విద్యా సంస్థలు అతని పేరుతో తిరిగి నామకరణం చేయబడ్డాయి ఉదాహరణకు ముంబైలోని క్రాఫోర్డ్ మార్కెట్‌కి మహాత్మా జ్యోతిబా పూలే మండై అని పేరు పెట్టారు మరియు మహారాష్ట్రలోని రాహురి వద్ద ఉన్న మహారాష్ట్ర కృషి విద్యాపీఠానికి మహాత్మా పూలే కృషి విద్యాపీఠ్ అని పేరు పెట్టారు.

*ప్రచురించిన రచనలు*

జ్యోతిబా తన జీవితకాలంలో అనేక సాహిత్య వ్యాసాలు మరియు పుస్తకాలను రాశారు మరియు చాలా వరకు 'షేత్కారయాచ ఆసూద్' వంటి సామాజిక సంస్కరణల యొక్క అతని భావజాలం ఆధారంగా ఉన్నాయి. 'తృతీయ రత్న', 'బ్రాహ్మణంచే కసబ్', 'ఇషారా' వంటి కొన్ని కథలను కూడా రాశారు. సామాజిక అన్యాయంపై అవగాహన కల్పించేందుకు ఆయన ఆదేశాల మేరకు రూపొందించిన 'సత్వార్' అంక్ 1 మరియు 2 వంటి నాటకాలను రచించారు. అతను సత్యశోధక్ సమాజ్ కోసం బ్రాహ్మణవాద చరిత్రతో వ్యవహరించే పుస్తకాలను కూడా రాశాడు మరియు తక్కువ కులాల ప్రజలు నేర్చుకోని పూజ ప్రోటోకాల్‌ల పాటించే విధానాలను వివరించాడు.



# డైట్ లో అమరవీరుల దినోత్సవం

దేశ ప్రజలలో విప్లవస్ఫూర్తిని నింపి భారత స్వాతంత్ర ఉద్యమాన్ని మరో మెట్టు ఎక్కించిన సమరయోధులు విప్లవ జ్యోతులు అయిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని డైట్ ప్రిన్సిపాల్ శ్రీ యు. మాణిక్యం నాయుడు అన్నారు. 2023 మార్చి 23 న (గురువారం) అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆ రోజు ఉదయం కళాశాల ఆవరణలో ఆయన అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులతో కలసి అమర వీరులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకుడు గొట్టేటి రవి మాట్లాడుతూ 1928 లో సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో



పోలీసుల లాఠీచార్జ్ లో లాలా లజపతిరాయ్ మరణానికి ప్రతీకారం లో భాగంగా బ్రిటిష్ పోలీస్ అధికారి సాండర్స్ ను హత్య చేసిన ఘటనలో భగత్ సింగ్ ను అరెస్టు చేసారని, స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో పలు ఉద్యమ నేరాల్లో అరెస్టయినా శివరాం రాజ్ గురు, సుఖదేవ్ లకు జైలు శిక్ష విధించారని, వీరి అరెస్టులు ప్రజలలో ఆగ్రహం రేకెత్తించడంతోపాటు స్వాతంత్ర పోరాటం ఉధృతం కావడంతో వీరు ముగ్గురిని 1931 మార్చి 23 న ప్రస్తుత పాకిస్తాన్లోని లాహోర్ సెంట్రల్ జైలులో ఉరితీసారని ఆయన అన్నారు. అనంతరం సట్లజ్ నది ప్రక్కనే వీరిని దహనం చేసారని ఆయన తెలిపారు. వారి త్యాగాల ఫలితంగా పొందిన భారత స్వాతంత్రాన్ని నిలుపుకునే బాధ్యత మనపైనే ఉందని, ప్రతి పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలని ఉద్బోదించారు. ఛాత్రోపాధ్యాయులు జాతీయ పతాకములు చేబూని భగత్ సింగ్ చిత్ర పటంతో ప్రదర్శన నిర్వహించారు.

*****

# చిన్న సూరి పద్యాలు

**తొ**లకరింపు లేక తొలగవు కష్టాలు
చెడును పంటలన్ని చినుకు రాక
పలకరింపు లేక నిలవవు బంధాలు
చెడును ప్రేమలన్ని చిన్న సూరి

కాయలన్ని పండి కాబోవు ఫలములు
విత్తులన్ని మొలకలెత్త బోవు
మనుజులందు నట్లె మహిలోన కొందరే
చేరుదురు సుగతికి చిన్న సూరి

కుళ్లి కాల్వ కన్న కుష్టు రోగము కన్న
కుంటు తున్న గజ్జి కుక్క కన్న
క్రూర మృగము కన్న కులట జీవన కన్న
చేటు కుటిల బుద్ధి చిన్న సూరి

నమ్మిక గల చోట నడిరేయి యైనను
వెలుగు రేఖ చిందు తలపు నందు
నమ్మలేని చోట నడివీధి పగలైన
చీకటి యనిపించు చిన్న సూరి

తలపులు చెడి పుట్టు తప్పుడు మాటలు
తగవులెన్నొ తెచ్చి తగులబెట్టు
చిత్తపు చెడు సృష్టి చెప్పుడు మాటలు
సెగలు పుట్టి కాల్చు చిన్న సూరి

సమత మమత శాంతి శ్రమజీవి సంతృప్తి
వసుధ కందినపుడు వత్సరాది
శుభము సుఖము కాంతి శోభకృత ప్రదీప్తి
చింది నపు దుగాది చిన్న సూరి

కార్య దీక్ష చాలు కఠిన సంకెలనైన
చీల్చి గమ్యమునకు చేరగలదు
కాంతి దివ్వె చాలు కటిక చీకటినైన
చీల్చి వెలుగు పంచు చిన్న సూరి

...*శ్రీ సి.హెచ్. చినసూర్యనారయణ*,
విశ్రాంత గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు.

## బాల గేయాలు

**వా** వ్వావ్వావ్వా..!
రాగి జావా...!
వేడి వేడి తీపి తీపి రాగి జావా..!
ఒంటి బలం కంటి
బలం రాగి జావా..!
పదిన్నర బ్రేకు లోన..
రాగిజావా..!
మెదళ్లు చురుకెత్తు..
రాగి జావా..!
రుచికరం ఆరోగ్యకరం
రాగి జావా..!
అన్నానికి ముందరా రాగి జావా..!
అంతులేని ఆనందం రాగి జావా .!
జగనన్న కానుకరా రాగి జావా..!
జాగ్రత్తగా చదువుకోరా..! చూపు త్రోవా..!

.... *డా. ఉమాగాంధి*

**ర**మ్యమైనది రాగి జావ
రండి రండి బాల లారా!
ఆరోగ్యమైనది రాగి జావ
రండి రండి బాల లారా!
పసందైనది రాగి జావ
రండి రండి బాల లారా!
పౌష్టికమెంతో రాగి జావ
రండి రండి బాల లారా!
అందరికిష్టం రాగి జావ
తాగరండి! బాల లారా!!

..... *శ్రీ చంద్రమౌళి*



# డైట్ లో అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి

శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అని డైట్ ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు అన్నారు. మార్చి 19 న అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని జిల్లా విద్యా శిక్షణ సంస్థలో రాష్ట్రీయ పండుగగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు, ఆధ్యాపకుడు లండా సుధాకర్ తదితర అధ్యాపకులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



ఆయన ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం చేసిన కృషిని, త్యాగాన్ని వక్తలు కొనియాడారు. చాత్రోపాధ్యాయులు భాషాప్రయుక్త రాష్ట్రాలు, వాటి నేపథ్యం, సమగ్రత, వాటి ద్వారా జాతీయ సమగ్రత అభివృద్ధి గురించి శ్రీ లండా సుధాకర్ మాట్లాడారు. ప్రస్తుతం మన భవిష్యత్తు కోసం ఆనాటి నాయకులు చేసిన సేవలను త్యాగాలను ఎన్నడు మరువలేమని, వారి స్ఫూర్తితో నేటి యువత కూడా దేశ, రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేయాలని అధ్యాపకుడు ఎస్.త్రినాధరావు అన్నారు.



ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.జి.ఎస్. నాగేశ్వరరావు, సారిపల్లి త్రినాధరావు, అల్లావుద్దీన్, యమ్. మహాలక్ష్మి, జె. మాధవి, పేట హరిణి, సీ.ఏ. సోమయాజులు గార్లు తదితరులు పాల్గొన్నారు.

## రచనలకు ఆహ్వానం

మండల విద్యా శాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు, విద్యావేత్తలకు తమ అనుభవాలను రచనలుగా మలచి 'డైట్ సమాచార స్రవంతి' కి పంపించవలసినదిగా కోరుచున్నాము. టీచర్ల వినూత్న బోధన, నూతన ఒరవడి, మీ నూతన ఆవిష్కరణలు ఉపాధ్యాయ లోకానికి అవసరం. తప్పనిసరిగా మాకు పంపించండి. విద్యార్థుల రచనలు, చిత్రలేఖనం, వారి ప్రతిస్పందనలు అన్నీ ప్రచురనర్హతగలవే! మలి పత్రికలో మీ రచనలు తప్పక ప్రచురించగలం. మీ అభిప్రాయాలు, రచనలు పంపించవలసిన ఈ-మెయిల్ dietvspquality@gmail.com

......రవి గొట్టేటి, ఎడిటర్.

# మన ఆరోగ్యం మన చేతులలోనే ......జోనల్ కమిషనర్ రాము గారు.

మార్చి 14 వ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ జోన్-1 జోనల్ కమిషనర్ శ్రీ కే. రాము గారు జిల్లా శిక్షణ సంస్థ ను సందర్శించి ఛాత్రోపాధ్యాయుల తో మాట్లాడారు. మన పట్టణాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇంటిని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని సాధారణంగా వచ్చే వ్యాధులకు కారణం అపరిశుభ్రతని, దానిపైన ప్రతి పౌరులకు అవగాహన ఉండాలని ఆయన అన్నారు.



స్వచ్ఛ సర్వేక్షన్ ప్రచారంలో భాగంగా ఆయన ప్రజలకు, పౌరులకు పలు సూచనలు చేశారు. ఛాత్రోపాధ్యాయులు తమ ఇంటిలో, పని ప్రదేశంలో దోమలు పెరుగుదలకు గల కారణాలను వివరిస్తూ వాటిని నిర్మూలించడం అత్యంత తేలికైన పనని, మన యొక్క అశ్రద్ధ తోనే దోమలు పెరుగుతాయని అన్నారు. అత్యంత తక్కువ ఖరుతో గాని, ఖరు లేకుండా గాని దోమల



నివారణ మార్గాన్ని ఆయన సూచిస్తూ, అశ్రద్ధ చేసినట్లయితే వైద్యానికి, ఔషధాలకి జరిగే ఖర్చు అత్యధికమవుతుందని ఉదాహరణలతో వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఛాత్రోపాధ్యాయులు, మునిసిపల్ కార్యాలయ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.



మార్చి 8 వ హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందు రోజే మార్చి 7 వ భీమిలి డైట్లో హోలీ వేడుకలను ఛాత్రోపాధ్యాయులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హోలీ చారిత్రక ప్రాముఖ్యతను అధ్యాపకుడు యస్. త్రినాధరావు వివరిస్తూ, హోలి పండుగ వేళ సహజమైన రంగులను జల్లుకోవడం వల్ల అందరూ సంతోషకరమైన అనుభూతిని పొందుతారు అని న్నారు. అధ్యాపకుడు గొట్టేటి రవి మాట్లాడుతూ హోలీ పండుగ మన జీవితాలలో రంగు నింపేదిగా ఉండాలని ఆనందాన్ని చేదుగా ఉండాలని, అంటూ ఈ పండగలో సహజ రంగులు వాడడం వల్ల ఆరోగ్యం, ఆనందంగా ఉంటుందని, కానీ మార్కెట్లో దొరికే రసాయన రంగులు వాడడం ద్వారా చర్మ వ్యాధులు, కంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, కాబట్టి పిల్లలు పెద్దలు అందరూ కూడా పుష్పాలనుండి సేకరించిన సహజ రంగులతో పండగ జరుపుకోవాలని ఆయన సూచించారు. హోలీ పండుగ సమయంలో సహజ రంగులకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఎందుకంటే పూర్వకాలంలో హోలీ పండుగలో రంగులను చల్లుకునేందుకు సహజ రంగులను వాడేవారు. ముందుగా ఎండిన పువ్వులను, ఇతర ఆకులతో కలిపి రంగులను తయారు చేసేవారు. అదే సంప్రదాయాన్ని ఇప్పటికీ ఉత్తర భారతంలో కొనసాగిస్తున్నారని, ఈ సహజ రంగులను మన శరీరంపై జల్లుకోవడం వల్ల చర్మ సమస్యల నుంచి బయటపడొచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా ఛాత్రో పాధ్యాయునిలు రంగు రంగుల వస్త్రాలతో ఆకర్శణీయ ప్రదర్శన నిర్వహించారు.

# School visits done by the Principal Secretary Sri Praveen Prakash on 29.03.23 Visakhapatnam District



The school visits of the Special Chief Secretary Sri. Praveen Prakash is started with the visit to GVMC PS & HS, Prakasaraopeta at 11.30 AM.

The Prl. Secretary asked about the schools located in the old city. The D.I., Dy. E.O, The D.E.O and the RJDSE are asked to interact He has asked about the ward of the school of Prakasaraopeta located and remarked that More credibility comes in our work with more knowledge. Then sir has visited the class IV. He has observed that Telugu teacher is in the class. But according to the time table the period is English. Then he asked the reason and the reason is that the English teacher has been deputed for IPE invigilation work. He, then asked the details of number of teachers deputed for Intermediate Invigilation work. He has also asked about the criteria followed for drafting the teachers from the M.E.O. to the Dy. E.O to the D.E.O.



He has asked why are the Mathematics & English teachers are drafted for the Examination duties. Later he has asked about the number of SGTs appointed on work adjustment as subject teachers in High Schools and the status of the honorarium to be paid to the subject teachers. Sir has asked about the subject resource group. He has made a point that whosoever is working in any position, they are supposed to apply the properly for developing joint responsibility. He has instructed the officers to use the best resources in the best possible way. He has ascertained that everything in our life is like a preparation for a examination. Sir has made a point that leadership should not be by the position that we enjoy but by the personal characteristics like honesty, hard work & knowledge.

Sir has checked a problem from the mathematics work book on the page number 21 of all the students. More than 20 students have done the problem in their workbook and the teacher has corrected the response. He has applauded the concerned subject teacher Smt. V.V. Hymavathi. He has encouraged the students by taking a photo with the subject teacher and with the officers.



The next visit to the Govt. Queen's Mary Girls High School, Visakhapatnam. Sir has gone to the VIII A section. There are 38 students in the class, he has checked the students Mathematics notebooks. He has checked the solution of the problem 5(2) of page no.180. First the students are asked to identify the problem in the text book. It is found that 16 students out of 38 have brought the mathematics textbooks. When checked the notebooks only 5 students have done the problem correctly in their notebooks. Then sir has expressed that if 90% or above of the students written correctly & being checked properly by the teacher it can be considered as good class. Sir has also expressed that a good person is a person who never wastes any body's time. Sir has asked the HM whether he conducts the review meeting regarding syllabus coverage. Then he has asked about the number of teachers who are given any show cause notice and to appraise the file position. In this context he has advised that leader should remember all the names of the persons in their office. He has emphasised that Persons have make the institutions but not the institutions make the persons.



Next visit is to the GVMC Port Basic Primary School. The roll of the school is 81. The teachers working in the schools are 3. But at the time of visit only one teacher is in the school. One teacher is in medical leave and the other teacher is in maternity leave. The D.I. and the D.E.O. are asked why are the alternative arrangements made? Then sir has visited the GVMC Primary School, Sivalayam street. There he has observed the class V Mathematics. There also he has checked the mathematics workbooks of class V. He has checked the problem of 1(J) of page 18. There are 13 students in the class. When checked the workbooks it is found that only 2 students work book is correct. The present teacher has said that the chapter has been dealt by the previous teacher. He has been working in the school since January 23. Sir has instructed to frame charges against the teacher.



At 3 pm principal secretary sir participated in state level video conference along with Hon'ble Education minister Sri. B. Satyanarayana garu, Collector Sri. A. Mallikarjuna garu from district Collectorate. They reviewed the arrangements of SSC examinations



in all 26 districts with district collectors, Superintends of police, MD of APSRTC and district officials.

*******






**అభ్యసన అభివృద్ధి కార్యక్రమం పై యూ ట్యూబ్ ద్వారా స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో అవగాహన**

అభ్యసన అభివృద్ధి కార్యక్రమం (ఎల్.ఐ.పి.) లో భాగంగా 2023 మార్చి 3 న విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలలో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులకు ఎల్.ఐ.పి. పై మరింత అవగాహన కొరకు జిల్లా విద్యా శిక్షణ సంస్థ నుండి ఆన్లైన్ ద్వారా ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డైట్ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రసారం చేసిన ఈ కార్యక్రమంలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమం అమలు తీరును సమీక్షించడంతోపాటు మరింత పటిష్టవంతంగా అమలు కావడం కోసం వివిధ సబ్జెక్టులలో ఎటువంటి కృత్యాలు, రికార్డులు, కార్యక్రమాలు నిర్వహించాలో అధ్యాపకులు శ్రీ జి.జి.ఎస్. నాగేశ్వర రావు, శ్రీ గొట్టేటి రవి, శ్రీమతి జె. మాధవి వివరించారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులలో అభ్యసనా సామర్థ్యాలు అభివృద్ధి పరచడం కోసమని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు శ్రద్ధతో నిర్వహించాలని, వీటి నిర్వహణలో ఎప్పటికప్పుడు సహాయ సహకారాలు అందించడానికి డైట్ సిద్ధంగా ఉంటుందని, డైట్ ఫ్యాకల్టీ వివిధ పాఠశాలల సందర్శన సందర్భంగా ఎల్.ఐ.పి. అమలు తీరును పరిశీలిస్తూ తగు సలహాలు సూచనలు ఇస్తున్నారని ఇప్పుడు కూడా ఈ ఆన్లైన్ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు అవగాహన పెంచుకొని మీ యొక్క సందేహాలను చివరలో జరిగే ఫోన్ ఇన్ లైవ్ కార్యక్రమం ద్వారా నివృత్తి చేసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు తమ తరగతి లో పాఠ్య బోధన సమయం లోనూ, ప్రాక్టీస్ పిరియడ్ నిర్వహించే సందర్భంలోనూ వచ్చే అవాంతరాలను అధ్యాపకుల ద్వారా నివృత్తి చేసుకున్నారు. స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ సమయంలో డైట్ ద్వారా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ఇది ఉపాధ్యాయుల కు ఎంతో ఉపయోగకరమని పలువురు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.





# 'కౌమార విద్యా కార్యక్రమం' పై అవగాహన

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని ఎంపిక చేసిన 82 ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, జీవ శాస్త్ర ఉపాధ్యాయులకు 2023 మార్చి 7న ఆన్లైన్ ద్వారా కౌమార విద్య శిక్షణా కార్యక్రమం జిల్లా విద్యాశాఖా సంస్థ భీమునిపట్నం వారు నిర్వహించడం జరిగినది. పాఠశాలలలో 8, 9, 10 తరగతి విద్యార్థులు కౌమార దశ ను అర్థం చేసుకోవడం, పరిశుభ్రత అలవర్చుకోవడం, జననేంద్రియాలు పెరుగుదల, జననేంద్రియ వ్యాధులు, హెచ్ఐవి, ఎయిడ్స్ పై అప్రమత్తత జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవడం మంచి అలవాట్లు అలవర్చుకోవడం, తల్లిదండ్రులకు కౌమార పిల్లలపై అవగాహన కల్పించడం మొదలగు లక్ష్యాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య శిక్షణ పరిశోధనా సంస్థ ఆదేశాల మేరకు ఒకరోజు అవగాహనను నిర్వహించడం అయినది.

ఈ సందర్భంగా డైట్ ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు మాట్లాడుతూ యవ్వన దశలో ఉన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు వాత్సల్యం చూపిస్తూ మంచి మార్గంలో నడవడానికి దారి చూపించాలని అన్నారు. పాఠశాల స్థాయిలో కౌమారదశ విద్యార్థులు యొక్క శక్తి సామర్థ్యాలు, ఆలోచన విధానాలు సమాజానికి, వారి జీవితానికి



పనికొచ్చే విధంగా మలచాలని కోరారు.

ఈ కార్యక్రమానికి హాజరైన భీమునిపట్నం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ హరిణి మాట్లాడుతూ జననేంద్రియాల నిర్మాణం, వాటికీ వచ్చే వ్యాధులు, కారణాలు, వాటిని నివారించుకునే మార్గాలు తెలియజేశారు. విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించడానికి అవి సంక్రమించే మార్గాలు, మొదలగు అంశాల గురించి ఎలా చెప్పాలో ఉపాధ్యాయులకు వివరించారు. నివారణ చికిత్స లేని వ్యాధి కాబట్టి సంక్రమించకుండా చూసుకోవలసిన నివారణ ఉపాయాలు తెలియజేశారు. వ్యాధిగ్రస్తులకు జీవన ప్రమాణం పెంచడానికి తగిన ART చికిత్స అందుబాటులో ఉందని, ఆ చికిత్సను తీసుకొనే మార్గాలను వివరించారు. ఆడాల్సన్స్ కౌన్సిలర్ శ్రీమతి సత్య మాట్లాడుతూ కౌమార దశలో పిల్లలకు వచ్చే ఆలోచనలు, ఆకర్షణలు గురించి తెలియజేస్తూ, మంచిని ఎంచుకునే లక్షణం వీటి కోసం అవసరమైన జీవన నైపుణ్యాలు అలవరచుకునే ఆవశ్యకత గురించి వివరించారు.

గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన ఈ ఆన్లైన్ శిక్షణ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా వ్యవహరించిన శ్రీ షేక్ అల్లావుద్దీన్, సి ఏ సోమయాజులు, జి జి ఎస్ నాగేశ్వరరావు, గొట్టేటి రవి తదితరులు బాధ్యతాయుతమైన లైంగిక ప్రవర్తన, మంచి జీవిత విధానం జీవించే మార్గాలు, జననేంద్రియ వ్యాధులు పరిశుభ్రత మొదలగు అంశాల గురించి మాట్లాడారు. APSCERT నుండి పాపులేషన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం శాఖాధిపతి డా. హేమ రాణి , అధ్యాపకుడు శ్రీ డి.పాల్ లు పర్యవేక్షించారు.

**భీమిలి డైట్ సమాచార స్రవంతి మాస పత్రికను చదవండి, చదివించండి, మీ విద్యార్థులకు, పేరెంట్స్ కు, మీ స్నేహితులకు, బంధువులకు పంపించండి. పత్రిక అభివృద్ధికి సహకరించండి. మీ సూచనలు, సలహాలు అందించండి**



# ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం

క్షయ వ్యాధి గురించి అవగాహన పెంచడానికి, సకాలంలో చికిత్సను పొందడానికి ప్రతి సంవత్సరం మార్చి 24 న ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం (World Tuberculosis Day) గా నిర్వహిస్తున్నారని. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం 2023 లో "మనం క్షయ వ్యాధిని అంతమొందించవచ్చు." అనే నినాదంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చిందని డైట్ అధ్యాపకుడు గొట్టేటి రవి అన్నారు.




భీమునిపట్నం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, జిల్లా విద్య శిక్షణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో వైద్యాధికారి డా. ఫణి గారు మాట్లాడుతూ ఒకవైపు కోవిడ్19 కేసులు, మరోవైపు H3N2 ఇన్ఫ్లుఎంజా కేసులు ఉండగానే టీబీ కేసులు కూడా మన దేశంలో ఇంకా ఉన్నాయి అని . 2025 నాటికి టీబీని పూర్తిగా అంతం చేయాలని ఆరోగ్యశాఖ లక్ష్యంగా పెట్టుకుందని, క్షయ అనేది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేసే ఒక వ్యాధి ఇది కూడా COVID-19 లాగా ఒకరి నుంచి ఒకరికి సంక్రమించే అంటువ్యాధి అని, వ్యాధి సోకిన వ్యక్తి ద్వారా గాలిలో విడుదలయ్యే తుంపర్ల ద్వారా ఇది ఎక్కువగా సంక్రమిస్తుంది. రోగి తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు లేదా కేవలం మాట్లాడినప్పుడు కూడా వారికి సమీపంలో ఉండే వేరే వ్యక్తికి సోకే ప్రమాదముంది.



ఇది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల సంభవిస్తుంది. ఈ బ్యాక్టీరియా సాధారణంగా ఊపిరితిత్తులపై దాడి చేస్తుంది, అక్కడితోనే ఆగకుండా ఈ బ్యాక్టీరియా శరీరంలోని మూత్రపిండాలు, వెన్నెముక, మెదడు వంటి ఇతర భాగాలపైనా దాడి చేస్తుంది. చికిత్స తీసుకోకపోతే ఇది వ్యక్తి మరణానికి కూడా దారితీయవచ్చు. ఆకలి మందగించడం, బరువు తగ్గడం మొదలగు లక్షణాలు ఉన్నపుడు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా మంచి వైద్యం అందిస్తారని తెలిపారు. మందులు క్రమం తప్పకుండా



వాడాలని, వైద్య సిబ్బంది అవసరమైన మందులను సకాలంలో అందించి వ్యాధిని నయం చేస్తారని అన్నారు. క్షయ వ్యాధి నివారణకు కృషి చేస్తామని అందరిచే ఆయన ప్రమాణం చేయించారు.




వైద్య సిబ్బంది, చాత్రోపాధ్యాయులు భీమునిపట్నం వీధులలో క్షయ వ్యాధి నివారణ నినాదాలతో అవగాహన ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సారిపల్లి త్రినాధరావు, జె. మాధవి, పీట హరిణి, వైద్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బైజూస్ టాబ్స్ వినియోగం, నిర్వహణ పై ఆన్లైన్ శిక్షణ

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా లోని 8 వ తరగతి బోధించే ఉపాధ్యాయులకు బైజుస్ టాబ్స్ వినియోగం, నిర్వహణ పై ఆన్లైన్ శిక్షణా కార్యక్రమం ను మార్చి 31, ఏప్రిల్ 1 న జిల్లా విద్య శిక్షణ సంస్థ అధ్వర్యంలో నిర్వహించబడింది. వెయ్యిమంది టీచర్లకు ఒక స్లాట్ లో ఒక గంట పాటు వేబెక్స్ ద్వారా శిక్షణ నిర్వహించబడింది. మొదటి రోజు అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి పది గంటలకు ప్రారంభమైన సెషన్ లో ASR జిల్లా విద్య శాఖాధికారి డా. షేక్ సలీం భాష గారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన డిజిటల్ బైజుస్ టాబ్స్ ను సద్వినియోగం చేయుటకు ఉపాధ్యాయులందరూ శిక్షణ లో పూర్తి పరిజ్ఞానం సంపాదించి, స్కూల్స్ లో అమలు చేయాలని అన్నారు. డైట్ ప్రిన్సిపాల్ శ్రీ యు మాణిక్యం నాయుడు మాట్లాడుతూ ఎనిమిదవ తరగతి విద్యార్థులకు బోధించవలసిన పాఠాలు అన్ని యానిమేషన్ లతో వీడియో ల రూపంలో ఉన్నాయని, వీటిని వినియోగించి బోధిస్తే పిల్లలలో అభ్యసన సామర్థ్యాలు మరింతగా అభివృద్ధి చెందుతాయని అంటూ పథకం లక్ష్యాలు వివరించారు. మొదటి సెషన్ లో 356 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రెండవ సెషన్ ఉదయం 11:30 ని. నుండి 12:30 ని. వరకు జరిగింది. ఇందులో 955 కు గాను 274 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కోర్సు సమన్వయకర్త గొట్టేటి రవి బైజుస్ ట్యాబులు వినియోగించేటప్పుడు ఎదురయ్యే వివిధ రకములైన సమస్యలు ప్రస్తావిస్తూ ఒక్కటిగా ఏవిధంగా పరిష్కరించవచ్చో కూలంకషంగా వివరించారు. వీటికి సంబంధించిన విడియోలు ప్రదర్శించి మరింతగా అర్థమయ్యేవిధంగా సెషన్ ను నిర్వహించారు. డైట్ అధ్యాపకులు శ్రీ జి.జి.యస్. నాగేశ్వరరావు, షేక్ అల్లా ఉద్దీన్ గార్లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.



మధ్యాహ్నం సెషన్ లో విశాఖపట్నం జిల్లా విద్య శాఖాధికారిని శ్రీమతి ఎల్. చంద్రకళ గారు వర్చువల్ గా మాట్లాడుతూ స్కూల్స్ లో టాబ్స్ వినియోగం బాగా పెరగాలని, అందులకు ఏరకమైన ఆటంకాలు ఉన్నా ఈ శిక్షణలో పూర్తిగా అన్ని విషయాలి నేర్చుకొని, ఆటంకాలను అధిగమించి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. విశాఖపట్నం జిల్లా నుండి 1982 కు గాను 948 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఏప్రిల్ 1 న 4 సెషన్ లలో అనకాపల్లి జిల్లా ఉపాధ్యాయులకు ఆన్లైన్ శిక్షణ జరిగింది. మొదటి సెషన్ లో జిల్లా విద్య శాఖాధికారిని శ్రీమతి సత్యవతమ్మ గారు మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధ్యాయులందరు తాము నియమించిన సెషన్ లో తప్పనిసరిగా పాల్గొని శిక్షణ పొంది ట్యాబు లను సక్రమంగా వినియోగిస్తూ విద్యార్థులకు మంచి మార్గదర్శనం చేయాలని అన్నారు. ఇక ఏ స్కూల్ లోను టాబ్స్ సమస్యలు ఉన్నాయని ఉండరాదని, ఎప్పటి సమస్య అపుడే పరిష్కరించుకొనే సామర్థ్యం కలిగి ఉండాలని అన్నారు. అనకాపల్లి జిల్లా 4 సెషన్ లలో 3193 మంది ఉపాధ్యాయులకు గాను 1651 మంది ఈ వర్చువల్ శిక్షణలో పాల్గొన్నారు. మూడు జిల్లాల బైజుస్ జిల్లా నోడల్ అధికార్లు శ్రీయుతులు శివ కుమార్, సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి గార్లు అన్ని సెషన్ లలో పాల్గొని బైజుస్ టాబ్స్ వినియోగం లో తమ అనుభవ పూర్వక విషయాలు చెప్పారు.









The U.N. English Language Day, celebrated on April 23, is part of the initiative of the United Nations' celebration of its six official languages. Along with English, there is Arabic Language Day, Chinese Language Day, French Language Day, Russian Language Day, and Spanish Language Day. April 23 was chosen for English Language Day as it is the birthday and death date of William Shakespeare. The day aims to promote multilingualism and create awareness about the culture, history, and accomplishments of the language.

English Language Day was first celebrated in 2010, alongside Arabic Language Day, Chinese Language Day, French Language Day, Russian Language Day and Spanish Language Day. These are the six official languages of the United Nations, and each has a special day, designed to raise awareness of the history, culture and achievements of these languages.



This day was chosen because it is thought to be Shakespeare's birthday, and the anniversary of his death. As well as being the English language's most famous playwright, Shakespeare also had a huge impact on modern-day English. At the time he was writing, in the 16th and 17th centuries, the English language was going through a lot of changes and Shakespeare's creativity with language meant he contributed hundreds of new words and phrases that are still used today.

The story of the English language began in the fifth century when Germanic tribes invaded Celtic-speaking Britain and brought their languages with them. Later, Scandinavian Vikings invaded and settled with their languages too. In 1066 William I, from modern-day France, became king, and Norman-French became the language of the courts and official activity. People couldn't understand each other at first, because the lower classes continued to use English while the upper classes spoke French, but gradually French began to influence English. An estimated 45 per cent of all English words have a French origin. By Shakespeare's time, Modern English had developed,

printing had been invented and people had to start to agree on 'correct' spelling and vocabulary.

More than 1.75 billion people speak English worldwide – that's around 1 in 4 people around the world. English is being used more and more as a way for two speakers with different first languages to communicate with each other, as a 'lingua franca'.

The U.N. English day is being celebrated since 2019 in DIET. On this day many activities are conducted including TLM exhibition, Performance of skits, action songs, mono actions mime etc.






# ఎంట్రప్రేన్యూరియల్ మైండ్ సెట్ అభివృద్ధి కార్యక్రమం

2023 మార్చి 20 న జీ.వీ.ఎం.సీ. ఉన్నత పాఠశాల మాధవదార నందు ఎంట్రప్రేన్యూరియల్ మైండ్ సెట్ అభివృద్ధి కార్యక్రమం (ఈ.ఎం.డి.పి.) డిస్టిక్ ఎక్స్పో జరిగింది. రాష్ట్రస్థాయిలో ఎంపిక చేయబడిన జిల్లా నుండి పది ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనకు డైట్ లెక్చరర్ జి. జి. ఎస్. నాగేశ్వరరావు, గొట్టేటి రవి న్యాయ నిర్ణయితలకే వ్యవహరించారు. వివిధ పాఠశాల నుంచి విద్యార్థులు వాణిజ్య సంబంధమైన ప్రాజెక్టులు, స్థానిక సమస్యలను దృష్టిలో పెట్టుకొని వాటికి పరిష్కరించే విధంగా తయారుచేసి ప్రదర్శనకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారిని శ్రీమతి ఎల్. చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థుల్లో శక్తి సామర్థ్యాలను వెలికి తీసి, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయిలో ఎంపిక చేయబడిన ఈ పది ప్రాజెక్టులు చేస్తున్న విద్యార్థులను అభినందిస్తూ ఇందులో మరల రెండు ప్రాజెక్టులను ఎంపిక చేయడం వాటిని వల్ల రాష్ట్రస్థాయి పోటీకి సంబంధించిన అభినందనీయమని, ఈ కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు శ్రద్ధతో చేసి విద్యార్థులలో ఎంట్రప్రేన్యూరియల్ భావాలను ప్రోత్సహిస్తున్నందుకు ఆమె అభినందించారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు మాట్లాడుతూ విద్యార్థులలో గ్రామీణ వాతావరణంలో కుటుంబంలో ఎదుర్కొంటున్న అనేక సైన్స్ సంబంధ నిత్యజీవిత సంబంధ సమస్యలకు పరిష్కారాలను విద్యార్థులే కనుగొంటూ వాటిని ఎక్కువ స్థాయిలో మార్కెటింగ్ చేయు వస్తువులు కూడా తయారు చేయడం ప్రశంసనీయమని అన్నారు. ఈ ప్రదర్శనలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అగనంపూడికి చెందిన విద్యార్థులు తయారుచేసిన రైతు పొలంలో పంటకు నీరు ఏ సమయంలోనైన వదలడానికి, ఆపడానికి అవసరమైన రిమోట్ పరికరం తయారుచేసిన ప్రాజెక్టును మరియు జీ.వీ.ఎం.సీ. ఉన్నత పాఠశాల ప్రకాశ ప్రకాశరావుపేట విద్యార్థులు తయారుచేసిన ఎల్.పి.జి. గ్యాస్ లీకే ఎలర్ట్ పరికరం ప్రాజెక్టు లను రాష్ట్రస్థాయి పోటీకి ఎంపిక చేయబడ్డాయి. డిప్యూటీ విద్య శాఖాధికారి శ్రీ ఏ. గౌరీ శంకర్ గారు మాట్లాడుతూ విద్యార్థులలో పరిశోధన నైపుణ్యాలు పెంచడానికి, జీవితంలో స్థిరపడడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు.



ఉద్యోగం సంపాదించడం కంటే ఉద్యోగాలు కల్పించడం చేస్తామని విద్యార్థులు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్సు ఆఫీసర్ విశ్వేశ్వరరావు, ఇ.ఎం.డి.పి. జిల్లా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# School Visits by the Principal and Lecturers of Govt. DIET, Bheemunipatnam during March 2023 (Photo Gallery)



































































## Congratulations to the Winners in NMMS 2023

### ZPHS, Chandrampalem, Chinagadili md.

1. SAI AISHWARYA K
2. SIRISETTI YESESHWINI
3. RAJAMAHENDRAVARAPU YOGINI
4. KARRI THANISH SHOMITH
5. KONDEPOGU KEERTHANA
6. RAJANA ROHITH KUMAR
7. SEELA LAVANYA
8. BUTCHA LAVANYA
9. KANAKAM PUNYAVATHI
10. DOLA DEEPIKA

### ZP HIGH SCHOOL (Boys) Chittivalasa

1. J Keerthan
2. N Shanmukh
3. K Hari KOMALA
4. K Raghu Varma
5. M LOHITH KUMAR
6. K Riteesh

### ZP GIRLS HIGH SCHOOL, Chittivalasa

1. M VARSHINI
2. B OLIVA
3. S SWAPNIKA
4. J V SAI PREETHI

### ZPHS NADUPUR, Pedagantyada md.

1. B. Hemanth Kumar
2. R. Hasini
3. K. Sai Sandesh
4. M. Hemanth Bhavani Prasad
5. t. Navya sri
6. E. Pavan Kumar
7. Selvin Jaswanth
8. Dilipkumar sahu
9. G. Pavithra
10. Jowshika
11. Nanda Bharat
12. T. Sravanyhi
13. J. Jahnavi
14. S. Dhanalakshmi
15. Y. Vamsi Mohan
16. S. Venkatesh
17. K. Vaishnavi
18. J. Tejeswari
19. V. Durha Ganesh

### Govt. High School, Sabbavaram, Anakapalli dt.

1. Nakka Satyaprasad
2. Maradabudi Teens Priya
3. Thala Charsima
4. Nakka Salomi Florance
5. Gamparai Keerthi

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న మన విద్యార్థులు అందరకు అభినందనలు. మీయొక్క విజయాలతో మన జిల్లాలకు గుర్తింపు తీసుకువస్తారని ఆశిస్తున్నాము. ఆల్ ద బెస్ట్ ........ ప్రభుత్వ డైట్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు సిబ్బంది.



ZPHS, Adavivaram, Chinagadili mandal, Visakhapatnam dt



ZPHS, Nadupuru, Pedagantyada mandal, Visakhapatnam dt.



ZPHS, Peda boddepaalli, Narsipatnam mandal, Anakapalli dt.



ZPHS, Ravikamatham, Anakapalli dt.



ZPHS, Chettupalli, Narsipatnam mandal, Anakapalli dt.

## ఆంగ్ల మాధ్యమ బోధనపై సమీక్ష



మాట్లాడుతున్న మహాలక్ష్మి

గాజువాక, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ బోధనలో ఎదురవుతున్న ఇబ్బందుల్ని అధిగమించేందుకు 'లిప్' కార్యక్రమం నిర్వహిస్తున్నామని డైట్ కళాశాల అధ్యాపకురాలు మహాలక్ష్మి అన్నారు. శనివారం ఆమె గాజువాక ఉన్నత పాఠశాలను సందర్శించింది. ఆంగ్ల భాష వినియోగంలో పట్టు సాధించడంపై పలు సూచనలు చేశారు. స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ... సందేహాల నివృత్తికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఆర్పీలు జి.అప్పలరాజు, రాధాకుమారి,

## ప్రభుత్వ పాఠశాలల సందర్శన

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 28వ వార్డు ఎన్జీజీఓఎస్ కాలనీలోని జీవీఎంసీ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను డైట్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.మాణిక్యంనాయుడు, అధ్యాపకులు శనివారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన విద్యార్థులకు సరైన సూచనలు, సలహాలు ఇచ్చి చదివించాలన్నారు. ప్రణాళికబద్ధంగా విద్యార్థులకు పాఠాలు బోధించి ఎప్పటికప్పుడు పరీక్షలు చూడాలన్నారు. ముఖ్యంగా విద్యార్థికి బాల్యం దశ చాలా కీలకమన్నారు. కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు ఎస్.త్రినాథరావు, షేక్ అల్లావుద్దీన్, ప్రధానోపాధ్యాయులు, పద్మజారాణి, లక్ష్మీనరస, సీనియర్ ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాసరావు, ఎ.జె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



ప్రిన్సిపల్ ఎం.మాణిక్యంనాయుడు

## కౌమార దశే కీలకం



(భీమునిపట్నం - వి.వి.న్యూస్)

## ఎస్ఎంసీహెచ్ పాఠశాలను తనిఖీ చేసిన ఆర్‌జేడీ



ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న ఆర్‌జేడీ

యువ ధ్వని
ప్రతి క్షణం ప్రజల కోసం.. ప్రతి అక్షరం ప్రగతి కోసం.

8వ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులకు

## బైజూస్ ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమం నిర్వహణ



## అభ్యసనాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ప్రజాశక్తి -భీమునిపట్నం : విద్యార్థుల అభ్యసనాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం శివరాణి పేర్కొన్నారు. చినగదిలి మండల ఆంగ్లోపాధ్యా[...] శనివారం ఇక్కడి ఉన్నత పాఠ[...] అంశాలపై అవగాహన కల్పిం[...] టెక్నికల్ ప్రాక్టీస్[...] ప్రభుత్వ డైట్ అధ్యాపకు[...] ఉపాధ్యా యులకు వివరిం[...] తరగతి విద్యార్థులు ఇంగ్లీష్‌లో ఏ[...] అధిక మార్కులు సాధించవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కె.ఎ.బాలామణి, డిఆర్‌పి ఎన్.సోమయాజులు, ఆర్పీలు యోగేశ్వరరావు, అల్బర్ట్, అప్పారావు, సిఆర్‌పి జివి.శివదయాళ్ తదితరులు పాల్గొన్నారు.

D.I.E.T. in PRESS

## ట్యాబ్‌ల వినియోగంపై ఉపాధ్యాయులకు శిక్షణ



## [...]క కృషితో పదిలో నూరు శాతం ఉత్తీర్ణత



విద్యార్థులతో మాట్లాడుతున్న డైట్ కళాశాల ప్రధానాచార్యుడు యం.మాణిక్యంనాయుడు తదితరులు

MANA BHEEMILI WEEKLY
మన భీమిలి
ప్రతి క్షణం ప్రజల కోసం.. ప్రతి అక్షరం ప్రగతి కోసం.
సంపుటి : 4 సంచిక : 17 19 (ఆదివారం) మార్చి 2023 - 25 (శనివారం) మార్చి 2023

## డైట్ కళాశాలలో అమరవీరులకు నివాళులు



భీమునిపట్నం, న్యూస్ విజన్ : దేశ ప్రజలలో విప్లవస్ఫూర్తిని నింపి భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని మరో మెట్టు ఎక్కించిన సమరయోధులు, విప్లవ జ్యోతులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని డైట్ ప్రిన్సిపాల్ మాణిక్యం నాయుడు అన్నారు. గురువారం అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కళాశాలలో అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1928లో సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో పోలీసుల లాఠీచార్జ్‌లో లాలా లజపతిరాయ్ మరణానికి ప్రతీకారంగా బ్రిటిష్ పోలీస్ అధికారి సాండర్స్‌ను హత్య చేసిన ఘటనలో భగత్ సింగ్ ను అరెస్టు చేశారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో పలు ఉద్యమ నేరాల్లో అరెస్టయినా శివరాం రాజ్ గురు,సుఖదేవ్ లకు జైలు శిక్ష విధించారని, వీరి అరెస్టులు ప్రజలలో ఆగ్రహం రేకెత్తించడంతోపాటు స్వాతంత్ర్య పోరాటం ఉధృతం కావడంతో వీరి ముగ్గురిని 1931 మార్చి 23న ప్రస్తుత పాకిస్తాన్, లాహోర్ సెంట్రల్ జైలులో ఉరితీశారని అన్నారు. అనంతరం సట్లెజ్ నది ప్రక్కనే వీరిని దహనం చేశారని చెప్పారు. వారి త్యాగాల ఫలితంగా పొందిన భారత స్వాతంత్ర్యాన్ని నిలుపుకునే బాధ్యత మనపైనే ఉందని, ప్రతి పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలని అన్నారు.

# భీమిలి డైట్‌లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం



## కౌమార విద్యపై శిక్షణ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి డైట్ కళాశాల నుంచి వర్చువల్ పద్ధతిలో ఉమ్మడి విశాఖ జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ హైస్కూళ్ల ప్రధానోపాధ్యాయులకు కౌమారవిద్యపై మంగళవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డైట్ ప్రధానాచార్యులు మాణిక్యం నాయుడు, స్థానిక ప్రభుత్వ వైద్యాధికారిణి డా. హరిణి శిక్షణార్థుల సందేహాలను నివృత్తి చేశారు.




**Teacher Trainees Charity**

ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థలో ద్వితీయ సంవత్సరం నందు శిక్షణ పొందుతున్న చాత్రోపాధ్యాయులు పి. విష్ణు వర్ధన్ మరియు బి.శ్రీనివాస రావులు బి.సి. వెల్ఫేర్ హాస్టల్ లోని పదవతరగతి విద్యార్థులకు ట్యూషన్ చెప్పుతూ, వాళ్ళ సందేహాలను తీర్చుతూ పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించుటకు తగిన విధంగా సిద్ధం చేయడం జరిగింది. బి.సి. వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీ పెంటకోట సన్యాసి నాయుడు గారి అనుమతి మేరకు 2022-2023 విద్యా సంవత్సరం నందు 10.వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గత 6 నెలలుగా ప్రతి రోజు సాయంత్రం స్టడీ అవర్ నిర్వహిస్తూ బోధన చేస్తున్నారు. వీరి విద్య సేవను గుర్తిస్తూ డైట్ ప్రిన్సిపల్ అయిన యూ. మాణిక్యం నాయుడు గారు మరియు బీసీ బాలుర వసతి గృహ అధికారి అయిన పీ. సన్యాసినాయుడు గారు చాత్రోపాధ్యాయులను ప్రశంసించడం జరిగింది. అలాగే 10 వ. తరగతి విద్యార్థులందరికీ వీరు పెన్సిల్స్, ఎరైసర్స్ అందించారు .

*********************




# టీచింగ్ ప్రాక్టిస్ లో రెండవ సెమిస్టర్ చాత్రోపాధ్యాయులు

డి.ఇ.ఎల్.ఇడి రెండవ సెమిస్టరు చదువుతున్న చాత్రోపాధ్యాయులు టీచింగ్ ప్రాక్టిస్ కోసం భీమునిపట్నం, ఆనందపురం మండలాలలోని ప్రాథమిక పాఠశాలలకు వెళ్ళారు.



తెలుగు, గణితం సబ్జెక్స్ లో సంబంధిత అధ్యాపకుల ఆమోదం పొందిన లెస్సన్ ప్లాన్స్ తో కేటాయించిన పాఠశాలలో, కేటాయించిన తరగతులకు బోధన చేస్తున్నారు. డైట్ అధ్యాపకులు ఆయా పాఠశాలలకు వెళ్లి చాత్రోపాధ్యాయుల బోధన తీరును పరిశీలన చేస్తున్నారు. ఈ కార్యక్రమం మార్చి 24 నుండి ఏప్రిల్ 6 వ తేది వరకు జరుగుతుందని ప్రిన్సిపాల్ శ్రీ యు. మాణిక్యం నాయుడు తెలిపారు.







పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ పై విశాఖపట్నం జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి మార్చి 29 వ తేదీన రాష్ట్ర స్థాయి వర్చువల్ సమావేశం నిర్వహిస్తున్న గౌరవ విద్యా శాఖామాత్యులు శ్రీ బొత్స సత్యనారాయణ గారు, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ ప్రవీన్ ప్రకాశ్ గారు, జిల్లా కలెక్టరు శ్రీ యమ్. మల్లికార్జున గారు మరియు విద్యా శాఖ, పోలీసు శాఖ, రవాణాశాఖ అధికారులు.



విద్యా శాఖ లో అసిస్టెంట్ డైరెక్టరుగా పదోన్నతి పై 'మన్యం' జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం నకు బదిలీ అయిన డైట్ సూపరింటెండెంట్ శ్రీమతి ఎమ్.ఇ. రమా జ్యోతి గారిని అభినందిస్తున్న డైట్ టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది.

# భీమిలి డైట్ సమాచార స్రవంతి

**Monthly Magazine**

పత్రిక పై మీ అభిప్రాయాలు పంపవలసిన చిరునామా:

ప్రిన్సిపాల్,
ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ,
భీమునిపట్నం,
విశాఖపట్నం జిల్లా
ఆంధ్రప్రదేశ్ - 531163

PRIVATE CIRCULATION ONLY